మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 17-10-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 34 పేజీలు : 8 వెల : 1 రూపాయి

బెజవాడ కనకదుర్గ ఫ్లైఓవర్ ప్రారంభం



విజయవాడ : నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రూపుదిద్దుకున్న కనకదుర్గ ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిలు శుక్రవారం వర్చువల్ కార్యక్రమం ద్వారా ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.7584 కోట్ల రూపాయల విలువైన మరో 16 ప్రాజెక్టులకు వారు భూమిపూజ చేశారు. మొత్తం రూ.15,592 కోట్ల రూపాయల పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. ఇప్పటికే రూ.8,007 కోట్ల రూపాయలతో పూర్తైన 10 ప్రాజెక్టులను కేంద్రమంత్రి గడ్కరీ, సీఎం వైఎస్ జగన్‌లు జాతికి అంకితం ఇచ్చారు. కాగా, రూ.502 కోట్లతో ఆరు తరువాయి 2లో..

ఎఫ్ఏవోలో భారత్ పాత్ర
చరిత్రాత్మకం

రూ.75 నాణేన్ని విడుదల చేసిన ప్రధాని

దిల్లీ: వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్‌కు ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి దక్కడం గొప్ప విషయని ప్రధాని మోదీ అన్నారు. వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా ఆయన ఇవాళ మాట్లాడుతూ.. ఆహార సరఫరా విషయంలో భారత పాత్ర, భాగస్వామ్యం చరిత్రాత్మకమైందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోషకాహారలోపాన్ని తొలగించడానికి నిరంతరం కృషి చేస్తున్న వారిని అభినందిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. భారతదేశంలోని రైతులు, అన్నదాతలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అంగన్వాడీ-ఆశా కార్యకర్తలు పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నట్లు వెల్లడించారు. వీరందరి పరిశ్రమ వల్లే దేశం అన్నక్షేత్రంగా వర్ధిల్లుతున్నట్లు ఆయన తెలిపారు. పేదల వద్దకు ప్రభుత్వం చేరడంలో వీరి సహకారం ఎంతో ఉందన్నారు. కరోనా సంకట సమయంలోనూ రైతుల సహకారం వల్లే పోష్టికాహార లోపంపై బలమైన పోరాటం చేశామన్నారు. 2014 తర్వాత దేశంలో కొత్త చరిత్ర ప్రారంభమైందని, సమగ్ర విధానం రూపంలో ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. 2023ని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్‌గా ఎఫ్ఏవో ప్రకటించిందని, దానికి భారత మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు. పోషకాహార సమస్యను అధిగమించేందుకు 17 రకాల కొత్త వంగడాలను రిలీజ్ చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. చిన్న రైతులను బలోపేతం చేయడానికి .. ఎఫ్‌పీవోల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

మహిళల వివాహ వయసుకు సంబంధించి చర్చలు జరుగుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అయితే దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని దేశం నలుమూలల నుంచి ఆడ కూతుళ్లు లేఖలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే నివేదిక వచ్చిన వెంటనే.. పెళ్లి వయసుకు సంబంధించి చర్యలు తీసుకోనున్నట్లు మోదీ చెప్పారు.

రూ.75 నాణేన్ని విడుదల చేసిన ప్రధాని

ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏవో) 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో రూ.75 స్మారక తరువాయి 2లో..

ఏపీలో కొత్తగా 56
బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు

కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ఉత్వర్వులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకంలోనూ బీసీలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీసీ కులాల జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 139 బీసీ కులాలకు వెనుకబడిన తరగతుల శాఖ కొత్తగా తరువాయి 2లో..

కరకట్ట నుంచి ఖాళీ చేయండి

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

కర్నూలు : కృష్ణానదికి ప్రమాదకర స్థాయిలో వరద వస్తున్న నేపథ్యంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కరకట్టపై నిర్మించిన అక్రమ నివాసాన్ని వదిలివెళ్లాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కోరారు. అక్రమంగా కరకట మీద ఇళ్ళ కట్టుకుని, ప్రభుత్వం ఏలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించడం సరైనది కాదని అన్నారు. వరదలు, వర్షాలపై ఈ ప్రభుత్వంలో అప్రమత్తంగా పని చేస్తోందని స్పష్టం చేశారు. లోకేష్, చంద్రబాబు, పర్యాటకుల మాదిరిగా రాష్ట్రానికి వస్తూ పోతున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో ఎప్పుడు కూడా వర్షాలు కురవలేదని, ఆయన తరువాయి 2లో..

నీట్ ఫలితాలు విడుదల

దిల్లీ: దేశ వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో (2020-21) ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 13న జాతీయ అర్హత ప్రవేశపరీక్ష (నీట్) నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 14.37లక్షల మందికి పైగా (90శాతం మంది) హాజరయ్యారు.

కరోనా నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ 3,862 కేంద్రాల్లో ఈ పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు. సెప్టెంబర్ 13న కరోనా నేపథ్యంలో హాజరు కాని విద్యార్థులకు ఈ నెల 14న ప్రత్యేకంగా పరీక్ష రాసే అవకాశం కల్పించారు. ఈ రెండు పరీక్షల ఫలితాలను కలిపి అధికారులు http:ntaneet.nic.in వెబ్‌సైట్ ద్వారా శుక్రవారం విడుదల చేశారు.

ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థు లెవరూ నిరుత్సాహపడవద్దని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ నిశాంక్ విజ్ఞప్తి చేశారు. వారి కోసం ఇతర రంగాల్లో అవకాశాలు ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఒక పరీక్షే మనల్ని నిర్వచించదని, ఆయా రంగాల్లో మీ తెలివితేటలు ఈ దేశానికి ఎంతో అవసరమని తెలిపారు. మరోవైపు, ఫలితాలు విడుదల చేసినప్పటికీ వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు సర్వర్ డౌన్ అని పేర్కొంటూ కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశారు.

నవంబర్ 2నుంచి
పాఠశాలలు ప్రారంభం

ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 2వ తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభమవుతాయని ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కరోనా వైరస్ కారణంగా ఇప్పటికే నాలుగైదు నెలలుగా స్కూల్స్ ప్రారంభించలేకపోయామని అన్నారు. ఇంటర్‌లో 30 శాతం సిలబస్ తరువాయి 2లో..

పర్యాటక రంగానికే పెద్దపీట

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కేంద్ర పర్యాటకశాఖ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఢిల్లీ నుండి దేశ వ్యాప్తంగా పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల పర్యాటక శాఖ మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి ఆయా రాష్ట్రాల పర్యాటక శాఖా మంత్రులతో మాట్లాడుతూ కోవిడ్ ప్రభావంతో దేశవ్యాప్తంగా పర్యాటక రంగం వెనకబడి పోయిందన్నారు. మన దేశానికి సందర్శించడానికి వస్తున్న పర్యాటకులను కోవిడ్ నిబంధనల కనుగుణంగా తగు జాగ్రత్తలను పాటించే విధంగా చూడాలన్నారు.. వీటికి సంబంధించిన సూచనలను సిబ్బంది పాటించాలన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కేంద్ర మంత్రి తో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యాటక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 పోర్టులు,5 ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు ,రైల్,రోడ్డు మార్గ రవాణా సౌకర్యాలు ఉన్నాయన్నారు. దేశంలోనే గుజరాత్ తర్వాత అత్యంత పొడవైన సముద్ర తీర ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్కు ఉందని, సిటీ ఆఫ్ డెస్టినీ గా పేరు గాంచిన విశాఖ పట్నం, బీచ్ టూరిజం, ప్రకృతి సిద్ధమైన జలపాతాలు, సహజ వనరులు , అటవీ సంపద తో కూడిన అరకు ఏకో టూరిజం,ప్రసిద్ధి చెందిన తిరుపతి, శ్రీశైలం, విజయవాడలో దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం, అన్నవరం, సింహాచలం తదితర పుణ్యక్షేత్రాల తో అలరారుతున్న టెంపుల్ టూరిజం, కృష్ణా, గోదావరి , పెన్నానదుల తో కూడిన రివర్ టూరిజం మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం తరపున సహాయ సహకారాలు అందించాల్సిందిగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కోవిడ్-19 నియంత్రణ కు సంబంధించిన చర్యలలో భాగంగా దేశంలోనే అత్యధిక కోవిడ్ టెస్ట్ లు చేసిన రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను గుర్తించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఎప్పటికప్పుడు ఇస్తున్న సూచనలను తూ.చ.తప్పకుండా పాటించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వదేశీ దర్శన్ స్కీమ్ కింద అరకు, అనంతగిరి ఏకో టూరిజం ప్రాజెక్టుకు రూ128.70 కోట్లు, కాకినాడ - నెల్లూరు కోస్టల్ సర్క్యూట్ ప్రాజెక్టు కింద రూ127.53 కోట్లు, బుద్ధిస్ట్ సర్క్యూట్ ప్రాజెక్ట్ కింద రూ 52.33 కోట్లు, రాయలసీమ హెరిటేజ్ సర్క్యూట్ ప్రాజెక్టు కింద రూ136.85 కోట్లు, ప్రసాద్ స్కీమ్ కింద అమరావతి ఫిలిగ్రీమేజ్ ప్రాజెక్టు కు రూ28.36 కోట్లు ఇవ్వాలని కోరామన్నారు, శ్రీశైలం టెంపుల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి రూ 47.45 కోట్లు పనలలో , కొన్ని పనులు తరువాయి 2లో..

హుద్‌హుద్ ఇళ్ళ మోసం కేసు దర్యాప్తు కొనసాగుతుంది...

- నిందుతులను ఎంతటివారైన ఉపేక్షించేదిలేదు

- గాజువాక సిఐ మల్లేశ్వరరావు

గాజువాక క్రైం : హుద్ హుద్ ఇళ్ళ కేటాయింపులో నకిలీ దృవపత్రాలు సృష్టించి బారీ సొమ్ముస్వాహాకి తెరలేపిన నిందుతులపై నమోదు చేసిన కేసు దర్యాప్తు కొనసాగుతుందని, నిందుతులను ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని గాజువాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హెచ్. మల్లేశ్వరారవు స్పష్టం చేసారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోగల అగనంపూడి సర్వేనెం.155 లేఅవుట్ లోగల పిఎంఏవై-హెచ్ఎఫ్(యు)-ఎహెచ్‌పి యన్‌టిఆర్ స్పెషల్ హౌసింగ్ ప్రోగ్రాం ఫర్ హుద్‌హుద్ సైక్లోన్ విక్టిమ్స్ జిప్లస్ పథకంలో నిర్మించిన గృహ సముదాయములోని కొన్ని ప్లాట్‌ను ఖాన్‌గ్యాంగ్ పక్కదారి పట్టించారు. సుమారు 66మంది నుంచి 66లక్షలు నొక్కేసారనేది గాజువాక సీతారాంనగర్ ప్రాంతానికి చెందిన తోట ఆదిత్య ఖాన్ గ్యాంగ్‌పై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్, కనస్ట్రక్షన్ డివిజన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి తోట ఆదిత్యతోపాటు మరికొంతమందికి కేటాయింపు చేసినట్లు నకిలీ దృవ పత్రాలు ఇచ్చి లక్షలు నొక్కేసారనే ఆరోపణలు ఎదుర్కోంటున్న మదీనాబాగ్ చెందిన ఖాన్ గ్యాంగ్‌ను, పచ్చపార్టీకి చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే అనుచరుడు కిరణ్‌యాదవ్‌ను ఇప్పటికే గత రెండురోజులుగా పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారించి శుక్రవారం విడిచిపెట్టిన విషయం తెలిసిందే. ఈ విషయం పై గాజువాక సి.ఐ. మల్లేశ్వరరావును వివరణకోరగా ఈ కేసులో అసలు బాధితులకోసం దర్యాప్తు చేస్తున్నామని, ఎవరినీ వదిలిపెట్టేదిలేదని అన్నారు. చట్టానికి ఎవరు చుట్టం కాదని, నిందుతులు ఎంతటివారైన ఉపేక్షించేది లేదని, దర్యాప్తును మరింత లోతుగా చేస్తున్నామని, నిందుతుల తప్పక అరెస్టు చేసి, బాదితులకు న్యాయం చేస్తామని తెలిపారు. మరికొద్దిరోజులలో పూర్తి వివరాలు వెళ్ళడిస్తామని తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మురళి నగర్: రామాలయంలో శ్రీ లలితా దేవి శరన్నవరాత్రి పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి లలితాదేవి బాలా త్రిపుర సుందరి అవతారం లో ఉంటారు. తొమ్మిది రోజులు భక్తులకి సామాజిక దూరం పాటిస్తూ మాస్కు తప్పనిసరిగా చేస్తూ అమ్మవారి దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

కావున భక్తులు అమ్మవారిని దర్శించుకోవలసినదిగా ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్ తెలియజేశారు.

కేజీహెచ్ సూపరింటెండెంట్ గా నియమించబడిన డాక్టర్ పీ. మైధిలి శుక్రవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ ను సీతమ్మదార లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

రైతులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- పిసిసి వైస్ చైర్మన్ బీసీసెల్ మూల వెంకట్‌రావు

విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ లో రైతుల అభ్యున్నతికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిసిసి వైస్ చైర్మన్.(బిసి సెల్.) మూల వెంకట్రావు కోరారు. ప్రత్యేక నిధి తో ఆంధ్ర ప్రదేశ్ క్షేమ నిధి బోర్డ్ ఏర్పాటు చేయాలి.ఈ సంక్షేమ బోర్డుకు చైర్మన్ గా రైతుల కోసం నిరంతరం శ్రమిస్తున్న అత్యున్నత స్థాయి వ్యక్తిని నియమించాలి. ఉద్యానవన, ఔషధ మొక్కల పెంపకం, తేనెటీగలు, చాపలు, రొయ్యలు, నర్సరీ పట్టుపురుగులు, పౌల్ట్రీ ,పశు సంపద, వ్యవసాయ వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ప్రోత్సాహించే విధంగా బోర్డు కృషి చేయాలి. బోర్డులో సభ్యత్వం గా కొంత ఫీజు నిర్ణయించి ప్రతినెల రుసుము గా స్వీకరించాలి. దీనికి సమానంగా ప్రభుత్వం కొంత నిధిని కేటాయించి రైతుల అకౌంట్లలో జమ చేయాలి. లబ్ధిదారులకు వ్యక్తిగత, కుటుంబం ఫించన్ అందజే యాలి. అనారోగ్యం, వైకల్య ఉన్న సమయంలో చేయూతనివ్వాలి. విద్య సహాయం ,మరణానంతర అవసరమైన ప్రయోజనాలు కల్పించాలి. రాష్ట్రంలో వ్యవసాయదారుడు అంటే అందరికీ చిన్నచూపు. రైతులకు ఇస్తున్న సబ్సిడీలు ,రాయితీలు వృధా వ్యయంగా భావిస్తున్నాయి. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు ఇచ్చే గౌరవాన్ని రైతులకు ఇవ్వాలి. పరిశ్రమలతో పాటు వ్యవసాయానికి వైనా పెద్ద పీట వేయడం వల్లే ప్రస్తుతం సాండమిక్ దుస్థితిని ధైర్యంగా ఎదుర్కొంది. పరిశ్రమలతో పాటు వ్యవసాయ అభివృద్ధి చెందిన నాడే దేశంలో సమాంతర ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంటుందీ. కావున గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రైతుల కోసం సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి ఆదుకుంటారని ఆశిస్తున్నాము.

కొలిక్కివచ్చిన రైల్వే గోడ సమస్య

- విశాఖ ఎంపీ ఎంవీవీ, మాజీ ఎమ్మెల్యే మళ్ళా విజయప్రసాద్ చొరవతో మూడు అడుగుల నడకదారి వదిలిన అధికారులు

- హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

విశాఖపట్నం : గత కొద్దిరోజులుగా నడుస్తున్న వ్యవహారం కొలిక్కిరావడంతో కంచరపాలెం వాసులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు . గవరకంచరపాలెం నుంచి కంచరపాలెం వచ్చే దారిలో తాజాగా రైల్వే అధికారులు అడ్డు గోడ నిర్మించిన విషయం తెలిసిందే .ఈ నేపథ్యంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ , మాజీ ఎం ఎల్ ఏ మళ్ళా విజయప్రసాద్ లు స్థానికుల ఇబ్బందులని దృష్టిలో ఉంచుకుని అధికారులతో సంప్రదింపులు జరిపి , రాకపోకలకు ప్రత్యామ్యాయం చూపమని కోరారు .స్పందించిన అధికారులు నేడు ఆ గోడ మధ్యన మూడు అడుగుల స్థలాన్ని పాదచారులకు నడక నిమిత్తం వదిలివేశారు. ఈ క్రమంలో స్థానికులు వారిరువురికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ ముగింపు సమావేశం

శ్రీకాకుళం : అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ ముగింపు సమావేశం శుక్రవారం జరిగింది. అక్టోబరు ఒకటవ తేదీన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జామ్ యాప్ ద్వారా రాష్ట్రస్థాయిలో వర్చువల్ సమావేశాలు ప్రారంభమైనట్లు సంఘ అధ్యక్షులు బి.మల్లేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాటల పోటీలు, వక్తృత్వపు పోటీలు, కవతల పోటీలు ఈ నెల 11, 12వ తేదీలలో వర్చువల్ ద్వారా జరిగాయని, రాష్ట్రంలోని అనేక మంది వృద్ధులు ఈ పోటీలలో పాల్గొనడం జరిదిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సీనియర్ సిటిజెన్స కు సేవలందిస్తున్న పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు టి.వీరభద్రస్వామి, సీనియర్ సిటిజెన్స్ ఉపాధ్యక్షులు ఆర్.వి.ఎన్.శర్మ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక అయినట్లు సమాఖ్య ప్రకటించిందని తెలిపారు.

వృద్ధుల సమస్యలను పరిష్కరించడంలో విశేష సేవలందిస్తున్న శ్రీకాకుళం సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి డా.నిక్కు అప్పన్న, బి.మోహన రావు, కె.సోమసుందరరావు, ఎం.వెంకటరావు, ఎం.ఎస్.ఆర్.ఎస్.ప్రకాశ రావులను జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

పక్షోత్సవాలలో జరిగిన రాష్ట్రస్థాయి పాటల పోటీలలో డా.నిక్కు అప్పన్నకు కన్సోలేషన్ బహుమతి వచ్చిందని చెప్పారు. ఈ రోజు జరిగిన వర్చ్యువల్ సమావేశంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, బి.మల్లేశ్వర రావు, ఎం.రామారావు, డి.పార్వతీశం, టి.వీరభద్ర స్వామి, ఆర్.వి.ఎన్.శర్మ, ఎన్.వి.రమణ, పి.ఎస్.ప్రసాద రావు, డా.నిక్కు అప్పన్న, ఎం.ఎస్.ఆర్.ఎస్. ప్రకాశ రావు, ఉప్పు వీర్రాజీ, పివిఆర్.ఎం. పట్నాయక్, పి.వైకుంఠరావు, మొదలవలస రామారావు తదితరులు పాల్గొన్నారు.

దసరా వేడుకలకు సన్నాహాలు

కోవిడ్ నిబంధనాలతో దర్శనాలు

ఆలయ ధర్మకర్త సనపల సీతారామాంజనేయులు

మాధవధార : దసరా శరన్నవరాత్రుల ఉత్సవాన్ని మాధవధార, సీతాన్గార్డెన్స్ లో వెలసిన శ్రీ కనకదుర్గ, కనకమహాలక్ష్మి, గాయత్రి దేవి ఆలయంలో శనివారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ ఆలయ ధర్మకర్త సనపల సీతారామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. Covid నిబంధనలు పాటిస్తూ అమ్మవారిని రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు అని తెలిపారు. సామూహిక కుంకుమార్చనలు వలన నిర్వహించడం లేదని తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకోవాలి అని, అమ్మవారి కృపను పొందాలని ఆయన తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

బెజవాడ కనకదుర్గ ఫ్లైఓవర్ ప్రారంభం

వరుసలతో 2.6 కి.మీ మేర దుర్గ గుడి వంతెన నిర్మించబడింది. 900 పని దినాలలో ఫ్లైఓవర్ పూర్తయింది.

ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి గడ్కరీ మాట్లాడుతూ.. "ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రంలో అనుకూల పరిస్థితులున్నాయి. ఏపీ రహదారుల సమస్యలపై త్వరలో కేంద్ర, రాష్ట్ర అధికారులతో సమావేశం అవుతాం. రాయల సీమలో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తాం. హైవేలపై రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాల"ని అన్నారు.

కరకట్ట నుంచి ఖాళీ చేయండి

పాలనలో కరువు తాండవించిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో తుఫాన్లు వచ్చి రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తుచేశారు. శుక్రవారం కర్నూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనిల్ మాట్లాడారు. చంద్రబాబు పాలనలో శ్రీశైలం పవర్ ప్రాజెక్టును వరద నీటితో ముంచేశారు. చంద్రబాబు తప్పిదాల కారణంగా హైదరాబాద్‌లో కూడా వరదలు వచ్చాయి. బాబు, లోకేష్ ఎప్పుడూ అబద్దాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారు. 23 ఎమ్మెల్యేలను కూడా కాపాడుకోలేకపోతున్నారు. వరదల నివారణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. తమది రైతు పక్షపాతి ప్రభుత్వం కాబట్టి దేవుడు కూడా సహకరిస్తున్నారు.

తుంగభద్ర పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. 210 కోట్ల రూపాయల నిధులను తుంగభద్ర పుష్కరాలకు విడుదల చేశాం. కోవిడ్ నిబంధనల ప్రకారం తుంగభద్ర పుష్కరాలను నిర్వహిస్తాం. రాయలసీమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి కృషి చేశారు. అదే రీతిలో ముందుకు సాగుతున్నారు. 40 వేల కోట్ల రూపాయల నిధులను రాయలసీమ ప్రాజెక్టులకు ప్రణాళికలను సిద్ధం చేశాం అని పేర్కొన్నారు.

ఏపీలో కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు

56 బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది.

పది లక్షలకు పైన జనాభా ఉన్న కార్పొరేషన్‌లను 'ఏ' కేటగిరీ కింద, లక్ష నుంచి పది లక్షల వరకు జనాభా ఉన్న కార్పొరేషన్‌లను 'బి' కేటగిరీ కింద, లక్షలోపు జనాభా ఉన్న కార్పొరేషన్‌లను 'సి' కేటగిరీ కింద విభజించారు. అలాగే ఈ నెల 18న బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల నియామకం చేపట్టనుంది.

వెనుకబడిన కులాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వేగంగా లబ్దిదారులకు అందేలా ఈ కార్పొరేషన్లు సహకరిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. 139 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహించేలా ఈ 56 కార్పొరేషన్లు పనిచేస్తాయని స్పష్టం చేసింది. జిల్లాలకు ప్రాతినిధ్యం వహించేలా ప్రతి కార్పొరేషన్‌లోనూ 13 మంది డైరెక్టర్లను నియమిస్తామని పేర్కొంది. కొత్తగా ఏర్పాటు చేసిన 56 బీసీ కులాల కార్పొరేషన్ల పరిధిలో మిగతా ఉపకులాలకూ ప్రాతినిధ్యం వస్తుందని స్పష్టం చేసింది. ఏపీ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం 2001 ప్రకారం బీసీ కులాల కార్పొరేషన్ల ఏర్పాటు చేస్తూ వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. చదవండి: ప్రారంభమైన బెజవాడ కనకదుర్గ ఫ్లైఓవర్

2.71 కోట్ల మందికి లబ్ధి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 నెలల వ్యవధిలోనే 2,71,37,253 మంది బీసీలకు రూ. 33,500 కోట్ల మేర లబ్ధి చేకూర్చింది. ఇంత భారీగా బీసీల కోసం ఖర్చు చేసిన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు లేదు. బీసీలకు నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో సగం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుంది.

నవంబర్ 2నుంచి పాఠశాలలు ప్రారంభం

తగ్గించామని, అదే పద్ధతిలో హైస్కూల్ విద్యార్థులకు కూడా సిలబస్ కుదిస్తామని మంత్రి తెలిపారు. స్కూల్స్ ప్రారంభమయ్యేలోపు విద్యా క్యాలెండర్ విడుదల చేస్తామని మంత్రి సురేష్ పేర్కొన్నారు.

ఎఫ్ఏవోలో భారత్ పాత్ర చరిత్రాత్మకం

నాణేన్ని ప్రధాని మోదీ విడుదల చేశారు. దేశంలో పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడానికి అవసరమైన పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి చేసిన 17 రకాల కొత్త పంటలను మోదీ ఆవిష్కరించారు. వీటి వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. ధాన్యం, గోధుమల ఉత్పత్తిలో దేశంలోని పాతరికార్డులన్నీ చెరిగిపోయాయన్నారు.

రైతులకు కనీస మద్ధతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఇది ఆహార భద్రతకు ఎంతో అవసరమని మోదీ వెల్లడించారు. సరైన వసతులు లేనందువల్ల ఆహారధాన్యాలను నిల్వ చేసుకోవడం సమస్యగా మారుతోందని, దీనిని నివారించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పర్యాటక రంగానికే పెద్దపీట

పూర్తయ్యాయనీ, కొన్ని పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మిగిలిన కొన్ని పనులకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు.

సింహాచలం టెంపుల్ ప్రాజెక్టుకు సంబంధించి రూ53.69 కోట్లు కొత్తగా మంజూరయ్యాయన్నారు. ద్వారకాతిరుమల, శ్రీ ముఖలింగేశ్వర స్వామి,అన్నవరం ఆలయాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు.

విలేకరుల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ , జిల్లా టూరిజం అధికారి పూర్ణిమా దేవి హాజరయ్యారు.



శ్రీకాకుళం జిల్లా మబగాం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు.

కెప్టెన్సీ వదులుకున్న దినేశ్ కార్తీక్

హైదరాబాద్: కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి దినేశ్ కార్తీక్ తప్పుకున్నాడు. దుబాయ్‌లో జరుగుతున్న ఐపీఎల్ టోర్నీలో కోల్‌కతా జట్టుకు దినేశ్ కార్తీక్ నాయకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

నేటి నుంచి ఆ జట్టు కెప్టెన్సీ బాధ్యతలు ఇంగ్లండ్ క్రికెటర్ ఇయాన్ మోర్గన్ చూసుకోనున్నాడు. ఇవాళ ముంబై ఇండియన్స్‌తో కేకేఆర్ మ్యాచ్ ఆడనున్నది. బ్యాటింగ్‌పై ఫోకస్ పెట్టాలన్న దృష్టితో సారథ్యాన్ని వదలుచుకుంటున్నట్లు దినేశ్ వెల్లడించాడు.

దినేశ్ కార్తీక్ లాంటి ఆటగాళ్లు జట్టులో ఉండడం మంచిదని, చాలా సాహసోపేత నిర్ణయం తీసుకున్నాడని సీఈవో వెంకీ మైసూర్ ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రతీ ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి

న్యూ పోర్టు సిఐ పైడపునాయుడు

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గాజువాక: ప్రతీ ఒక్కరూ మంచి సేవా భావం కలిగి ఉండాలని తద్వారా మనశ్శాంతి తో పాటు,సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని న్యూ పోర్టు పోలీస్టేషన్ సి. ఐ.పైడపు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం నేషనల్ బాడీ బిల్డర్, గోల్డ్స్ ఫిట్నెస్ జిమ్ అధినేత ములకలపల్లి మహేష్ జన్మ దినం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జీవీ ఎం సీ 76వ వార్డు బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో పేదలకు చీరలు పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీ ఐ పైడపు నాయుడు చేతులు మీదుగా పేదలకు, వృద్ధులకు చీరలు పంపిణి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన రోజు పేరుతో వృదా ఖర్చులు చేయకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందీయ మన్నారు.

జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ములకల పల్లి ఈశ్వర రావు మాట్లాడుతూ తన కొడుకు మహేష్ జన్మ దినం సందర్భంగా ప్రతీ ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో తల్లి వర లక్ష్మి, రిటైర్డ్ ఆర్మీ రాజు, ములకపల్లి మోహన రావు, నానాజీ, సంతోష్, సుమలత, విజయ, పద్మ, లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో ఆటోడ్రైవర్ లు భాగస్వాములు కావాలి

విశాఖక్రైం : ప్రశాంత విశాఖ నానుడిని నిజం చేయడంలో ఆటో డ్రైవర్లు కీలక పాత్ర పోషించాలని నగర డిప్యూటీ పోలీసు కమిషనర్ ఐశ్వర్య రస్తోగి, క్రైమ్ డిసిపివి సురేష్ బాబు కోరారు. శుక్రవారం ఉదయం సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో నగరంలోని పాలు ఆటో సంఘాల నాయకులతో పోలీసు ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. నగరంలో గడచిన కొద్ది రోజులుగా జరుగుతున్న దారి దోపిడీలు, చైన్ స్నాచింగ్ లు, రాత్రి వేళల్లో మహిళలు, యువతులపై అత్యాచారాలు, బలవంతపు దాడులు, కొట్లాటలు, హత్య సంఘటనలలో ఆటో డ్రైవర్లు పాత్ర ఎక్కువగా కనిపిస్తోందని పోలీస్ అధికారులు అభిప్రాయపడ్డారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు 15 నుంచి 20 సంఘటనలు లలో ఆటో డ్రైవర్లు అరెస్టు అవడం కూడా జరిగిందన్నారు. అలాగని అందరు ఆటో డ్రైవర్లను పోలీసులు అనుమానించడం లేదని ఆటో డ్రైవర్లపై ప్రజల్లో ఉన్న చెడు అభిప్రాయాన్ని పారద్రోలి విశ్వసనీయత లను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పలు సందర్భాల్లో ఆటో డ్రైవర్లు ఆటోలో ప్రయాణించిన ప్రయాణికులకు సంబంధించిన విలువైన వస్తువులు, నగదు, నగలు వారికి దొరికినప్పుడు వాటిని పోలీస్ స్టేషన్లలో అప్పగించి చాలా ఆదర్శప్రాయంగా నిలిచిన సంఘటనలను ఐశ్వర్య రస్తోగి, సురేష్ బాబులు గుర్తు చేశారు. అలాంటి క్రమశిక్షణ నీతి నిజాయితీ కలిగిన ఆటోడ్రైవర్లకు గుర్తింపు పత్రాలను కూడా ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీంట్లో భాగంగా ఆటో సంఘాల నాయకులు వామనమూర్తి, కొండబాబు, సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల ముసుగులో కొందరు దొంగలు నేరాలకు పాల్పడడం వల్ల ఆటో డ్రైవర్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందని విచారం వ్యక్తం చేశారు. అలాంటివారిని ఏరి పారేయడానికి తాము కూడా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన జంక్షన్లలో గల ఆటో స్టాండ్ లో ఉన్న యూనియన్లు, గుర్తించబడిన ఆటో డ్రైవర్లకు పోలీసులు గుర్తింపు కార్డులు జారీ చేయడం ద్వారా నకిలీ ఆటో డ్రైవర్లను, నేరస్తులను పసిగట్టడం అవుతుందని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు ఏ డి సి పి ఆదినారాయణ, డి టి సి రాజారత్నం, ట్రాఫిక్ సి ఐలు, ఎస్ఐలు, ఆటో సంఘాల నేతలు పాల్గొన్నారు.

బాలలు కరోనా విషయంలో జాగ్రత్తగా ఉండాలి

అవగాహనా పోస్టర్ విడుదల చేసిన మంత్రి అవంతి

విశాఖపట్నం : బాలలు కరోనా విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రూపొందించిన పోస్టర్ ను మంత్రి అవంతి శ్రీనివాసరావు తన కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు

గ్లోబల్ హ్యాండ్ వాష్ డే (ప్రపంచ చేతి శుభ్రతా దినోత్సవం) సందర్భంగా బాలల హక్కుల వేదిక, రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరమ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో బాలలు కరోనా విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రూపొందించిన పోస్టర్ ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు తరచూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం వలన అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని అన్నారు. కరోనా నివారణకు పిల్లలందరూ మాస్కు ధరించడం తప్పని సరి అన్నారు. బాలల హక్కుల వేదిక కన్వీనర్ హరి వెంకట రమణ మాట్లాడుతూ ఈ పోస్టర్ ను విశాఖ లో ఉన్ని మురికివాడలలో ప్రచారం చేస్తామని, పిల్లలకు అవగాహనా కలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికాంత్ తదిత రులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ అర్చక పురోహితుల సమావేశం

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ అర్చక పురోహితుల సంఘం విశాఖ జిల్లా సమావేశం స్థానిక కన్యాకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి సుబ్రహ్మణ్యం రాష్ట్ర కార్యదర్శి కాళిదాసు, జిల్లా అధ్యక్షులు అంబటిపూడి సుధీర్ కుమార్ శర్మల నేతృత్వంలో జరిగింది. సమావేశంలో ప్రైవేటు అర్చక, పురోహితుల సమస్యలపై చర్చించారు. కోవిడ్ కారణంగా తీవ్ర ఆర్థిక ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న పేద అర్చక, పురోహితులకు ప్రభుత్వం తరపున సహాయం చేయాలని మరియు విశాఖపట్నం వన్ టౌన్ లో వేదపాఠశాల ఏర్పాటు చేసి హైందవ ధర్మాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం కి సంబంధించిన సుమారు 60 మంది అర్చక పురోహితులకు సంఘం సభ్యత్వ ధృవపత్రాలు అందజేశారు. సమావేశంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంకి సంబంధించి సంఘం తరపున ఇంచార్జీ గా కన్యాకాపరమేశ్వరి దేవాలయ ఆస్థాన పురోహితులు ఆర్.బి.బి.కుమార్ శర్మని నియమించినట్లు తెలిపారు.

86వవార్డులో పర్యటించిన దేవన్‌రెడ్డి

గాజువాక: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గాజువాక లోని లోతట్టు ప్రాంతాలు మొత్తం జల మయమయ్యాయి. రోడ్లన్ని నీటి మునిగాయి, కొన్ని రోడ్లు బురదగా మారాయి. మనుషులు కూడా నడవడానికి వీలు లేకుండా రోడ్లు మొత్తం బురదగా మారాయి. ఈ నేపథ్యంలో భాదితులు శుక్రవారం దేవన్ దృష్టికి తీసుకురావడంతో జీవీఎంసీ 86వ వార్డులోని కుర్మన్న పాలెం, ఉప్పర కాలనీ, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి పర్యటించి పరిస్థితులను ఆరా తీశారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి తీసికెళ్లి తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ బాబు గారు, రాజ్ కుమార్ ఆచార్య, చిట్టి దేముడు, గెడ్డాల శ్రీను, యోహాను, సెల్ రెడ్డి, స్టాండ్ మురళి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దసపల్ల హిల్స్ ప్రాంతంలో వ్యర్థాలు తొలగింపునకు చర్యలు తీసుకుంటున్న

19వవార్డు ప్రజారోగ్య విభాగం

విశాఖపట్నం : జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఆదేశాల మేరకు దసపల్ల హిల్స్ లోని ఖాళీ ప్రదేశంలో వున్న భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపు ప్రక్రియ గత రెండు రోజుల నుండి జరుగుతున్నది. 19వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టరు ఆధ్వర్యంలో 24 లారీల వ్యర్థాలను డంపింగు యార్డుకు తరలించడ మైనదని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

మిగిలిన వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగిస్తామని, ఇకపై అక్కడ ఎవరైనా భవన నిర్మాణ వ్యర్థాలు వేసినచో అపరాధ రుసుము వసూలు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టరును అదనపు కమిషనర్ ఆదేశించారు. ప్రజలు సహకరించి భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త వంటివి వేయరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎంపిక చేసిన పేద ప్రజలందరికి నిర్మాణం పూర్తైన టిడ్కో ఇళ్ళు తక్షణమే కేటాయించాలి

- సీపీఐ డిమాండ్

పరిశీలిస్తున్న సీపీఐ బృందం

గాజువాక : నియోజకవర్గ పరిధిలోని భానోజీ తోట లోవ, వికాస్ నగర్ వెనుక ఉన్న టిడ్కో ఇళ్లను సీపీఐ బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి ఎం. పైడిరాజు మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ పౌరులకు ప్రాథమిక హక్కులని భారత రాజ్యాంగం నిర్దేశించినా అధికారంలో ఉన్నపాలకులకు అవి పట్టడం లేదని విమర్శించారు.

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఆలోచనలో భాగంగా కేంద్ర,రాష్ట్ర నిధులను వెచ్చించి పట్టణ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. 2019 ఏప్రిల్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో ఇళ్ల నిర్మాణం 90% పూర్తయ్యి తుది దశకు చేరుకున్నది. త్రాగునీరు విద్యుత్, మురుగునీటి పారుదల సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు పూర్తి చేయడం ద్వారా టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అప్పగించవచ్చునన్నారు. తమకు సొంత ఇల్లు సమకూరుతుందనే ఆశతో అప్పులు చేసి రూ.25 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు లబ్దిదారులు చెల్లించారు. కాని గత 16 నెలలుగా రివర్స్ టెండరింగ్ పేరుతో ఆయా ఇళ్లకు తుది మెరుగులు దిద్దకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆపివేసింది. దీన్ని సీపీఐ తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే మంచినీరు, విద్యుత్తు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించి ఎంపిక చేసినవారందకీ టిడ్కో ఇళ్ళు స్వాధీనం చెయ్యాలని సీపీఐ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు పైడిరాజు డిమాండ్ చేశారు.టిడ్కో ఇళ్ళు పరిశీలనలో సీపీఐ ప్రతినిధి బృందం లో నగర సహాయ కార్యదర్శి కె సత్యాంజనేయ, కార్యవర్గ సభ్యులు,కె సత్యనారాయణ, టి.సాంబమూర్తి జి. రాంబాబు, ఎ.విష్ణుమూర్తి,ఎల్లేటి శ్రీనివాసరావు, పి.దుర్గారావు,జి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాడిరైతుల సంక్షేమానికి హెరిటేజ్ డెయిరీ కృషి

మేనేజర్ కూండ్రపు శేషు

అచ్యుతాపురం : పాడిరైతుల సంక్షేమానికి హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . మండలంలో యర్రవరం గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే పాడిరైతు టి అప్పలరాజు పాడిపశువు మృతి చెందడంతో డెయిరీ మేనేజర్ శేషు రూ. 30 వేలు చెక్ ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల పిల్లలకు ఉపకారవేతనాలు, పశువులకు, పాల ఉత్పత్తిదారులకు భీమా అందిస్తూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, వీరు నాయుడు, రామారావు తదితర రైతులు పాల్గొన్నారు.

కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

అచ్యుతాపురం : స్థానిక సెజ్ లో గల ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఐఒసి) నిర్మాణ పనులలో తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. శుక్రవారం ఐఒసిలో ప్రశాంతి ప్రాజెక్ట్ లో కాంట్రాక్ట్ పనులు నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కరోనా పరిస్థితిలో పనిచేసిన కార్మికులను తొలగించడం అన్యా యమని, కాంట్రాక్టర్ పనిగంటలు పెంచి, టార్గెట్లు పెట్టి కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం వంటి పద్ధతులు మానుకొని తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓ&ఎం/19-20/002**

1. **ఒక సంవత్సరం పాటు ELE విభాగము కొరకు 03 నెంలు మొబైలు లోడు బ్యాంకులు (02 నెంలు 450KW & 01 నెం 1250KW) ఆపరేషన్** మరియు సమగ్ర వార్షిక నిర్వహణ కొరకు డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఆఫ్‌లైను టెండరు డాక్యుమెంటుతో ధరావత్తు జమ నిమిత్తము ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన **రూ.2,20,300/-** ల డిమాండు డ్రాఫ్టును జత చేయవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం: 22 అక్టోబరు 2020/1030 గం.లకు ఎంఇఎల్ఇ విభాగం** వద్ద బిడ్డర్లు తమ ప్రతినిధులకు పంపగలరు. ప్రి-బిడ్డు సమావేశమునకు వ్రాతపూర్వకంగా అధికారికంగా ధృవీకరించబడిన ప్రతినిధులు సదరు తేది మరియు సమయమున సమావేశమునకు హాజరుకాగలరు.

4. పేర్కొనబడిన ఐటమ్ యొక్క టెండరింగుకు సంబంధించి ఏవేని సందేహాలున్నచో **MYP-ENCNDV@NAVY.GOV.IN** కు మెయిల్ చేయగలరు. మరియు సాంకేతిక విషయాలపై సందేహాలున్నచో **ఎంఇఎల్ఇ విభాగమును టెలిఫోన్ నెం.0891- 2816607** పై సంప్రదించగలరు.

5. సీలు చేసిన ఆఫ్‌లైను టెండరు "MYP" అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **07 నవంబర్ 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

davp 10702/11/0051/2021 **డిజిఎమ్ (ఆర్‌పి)**

విజయభాను సంపాదకీయం

సాగు పెరిగితేనే ఆహారభద్రత

ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం, ప్రజల్లో ఈ విషయంలో చైతన్యం నింపాలనే ఉద్దేశంతో ఐరాస 1945 అక్టోబర్ 16న ఆహార, వ్యవసాయ సంస్థను ప్రారంభించింది. 1981 నుంచి ఇదేరోజును ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ రోజుల్లో అన్నం విలువను అందరూ గుర్తించడం లేదు. అన్నం తినేవాడికన్నా దానిని పండించేవారికి దానిమీద మమకారం ఎక్కువ.

ఆహారాన్ని పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం నాలుగు నెలలు పడుతుంది. ఈ శ్రమ విలువను, ఆహార ప్రాధాన్యాన్ని తెలియక చాలామంది దానిని వృథా చేస్తుంటారు. తొలి ఆహార దినోత్సవం నాడు ఆహారానికి తొలి ప్రాధాన్యమన్నది ప్రధాన లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో 28వ ఆహార దినోత్సవం సందర్భంగా సంక్షోభ సమయంలో ఆహార భద్రత అన్నదానిని ప్రధాన అంశంగా తీసుకున్నారు.

ప్రపంచంలో డబ్బు శాతం మందికి జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగంలో పలు దేశాల్లో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతున్నాయి. వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావాల వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఆకలి, పేదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని ఇతోధికంగా ప్రోత్సహించేందుకు ఈ రంగంలో పెట్టుబడులు పెంచాల్సి ఉంది. ఆహారం లేనిదే జీవం లేదు. తగినంత ఆహారం లేకుండా ప్రపంచంలో ఎంతోమంది అల్లాడిపోతున్నారు. నాగరిక సమాజంలో మానవులు తమకు అవసరమైన ఆహారాన్ని సంపాదించుకునే వీలు కూడా లేని ప్రదేశాలు ఇంకా ఉండటం మనం సాధించామనుకుంటున్న అభివృద్ధికి అవమానం. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టిపెట్టి అధికంగా నిధులు కేటాయిస్తే ఆహారం కోసం అలమటించేవారి సంఖ్య అనూహ్యంగా తగ్గిపోతుంది. వ్యవసాయ భూమిని ఎట్టి పరిస్థితుల్లో వ్యవసాయేతర కార్యకలాపాలకు ఉపయోగించకూడదు. వ్యవసాయ రంగానికి అదనపు పెట్టుబడులతోపాటు పరిశోధక, మౌలిక సదుపాయాల కల్పన, నీటిపారుదల నిర్వహణ, మార్కెటింగ్ సదుపాయాలు, ఆహార ధాన్యాల నిల్వలకు సరిపడా గిడ్డంగులు, కూరగాయలు, పండ్ల నిల్వలకు శీతల గిడ్డంగులు ఉన్నప్పుడే ఆ రంగం విలసిల్లుతుంది. వ్యవసాయదారులకు, వినియోగదారులకు లబ్ధి కలిగించడానికి మధ్యవర్తుల ప్రమేయం తొలగించాలి.

ప్రపంచవ్యాప్తంగా ఈ దిశగా కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నట్టనిపిస్తున్నా ప్రజలందరికి సత్ఫలితాలు మాత్రం అందడం లేదు. ఈనాటికీ అన్నం లేక విలవిల్లాడుతున్న దేశాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నవే. ఆకలిచావులు, పసిపిల్లల మరణాలు బాధాకరం. ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయిన ఆకలి, పోషకాహార లోపం, దారిద్ర్యం సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించకుంటే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుంది. ఆహార అభద్రత సమస్యకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రపంచంలో అన్ని రకాల వ్యవసాయోత్పత్తుల వృద్ధి రేటు తగ్గుతున్నది. 2050 నాటికి ప్రపంచ జనాభా 1000 కోట్లకు పెరగవచ్చు అనే అంచనా ఉంది. ఆ ప్రజలకు ఆహారం అందించాలంటే ప్రపంచంలో వ్యవసాయోత్పత్తులు 70 శాతం మేరకు పెరగాలి. అభివృద్ధి చెం దిన దేశాల్లో రెండింతలు కావా లి. ఇదంతా కార్యరూపం దా ల్చాలంటే వాతావరణ మార్పులను ఎదుర్కోవాలి, ప్రకృతి వనరులను రక్షించుకోవాలి. రైతులకు గిట్టుబాటయ్యేలా కార్యాచరణ పథకాలు అమలుపరచాలి.

పార్లమెంట్ కమిటీ సమావేశాల నిమిత్తం ఢిల్లీ వెళ్లిన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వీ.వీ సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఆళ్ల శివగణేష్, చుక్క ప్రసాద రెడ్డి, అలపన కనక రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, బోగాది సన్నీ, అంబటి శైలేష్ తదితరులు ఉన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ కరవు

- మోదీ, యోగి పాలనలో దళిత మహిళపై హత్యాచారాలు
- ఆడబిడ్డలకు రక్షణ ఇవ్వని చట్టాలు ఎన్ని చేసి ప్రయోజనం ఏమిటి?

కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి

విశాఖపట్నం : ఉత్తరప్రదేశ్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కు కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తగు బాధ్యతలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి శుక్రవారం ఉదయం ఒక లేఖను పంపించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దళిత మహిళపై ఈ మధ్యకాలంలో ఎక్కువగా అత్యాచారాలు జరుగుతున్నాయని దానిపై కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గానీ అత్యాచారాలకు పాల్పడిన వారిపై ఎటువంటి శిక్షలు గాని విధించక పోగా నేరస్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ము కాస్తున్నాయి అలాగే బాధిత మహిళలకు ప్రభుత్వం మెరుగైన చికిత్స చేయించుటకు ముందుకు రావటం లేదు ఉత్తరప్రదేశ్లో ఇప్పటి వరకు మహిళలపై ఎన్నిసార్లు అత్యాచారాలు జరిగిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గేద మీద వాన కురిసినట్టు ఉన్నట్టుంది బాధితులకు ఎటువంటి న్యాయం జరగడం లేదు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు ఒక బాధ్యత వహిస్తూ ప్రభుత్వాలు మహిళల రక్షణ కై ఒక పటిష్టమైన చట్టం తీసుకురావాలని అలా జరగకపోతే రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆమె లేఖలో తెలియజేశారు . లేఖలను ఉదయం ఆంధ్ర యూనివర్సిటీ లో గల తపాలా కార్యాలయంలో పోస్ట్ చేశారు . ఆడబిడ్డలకు రక్షణ ఇవ్వని చట్టాలు ఎన్ని చేసి ప్రయోజనమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఘాటుగా ప్రశ్నించారు. శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశంలో మహిళలమీద దాడులు జరగని రోజే లేదని ఆవేదన వ్యక్తం చేసారు.నిర్భయ,దిశా వంటి చట్టాలు చేశామని ప్రభుత్వాలు గొప్పగా చెప్పుకోవడమే తప్ప ఆచరణలో ఈ చట్టాలు మహిళలను ఈ విధంగా కాపాడలేకపోతున్నాయని రమణికుమారి దుయ్యబట్టారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్,ఆంధ్రప్రదేశ్ లలో మహిళలపై అకృత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.పోలీసుల నిర్లక్యధోరణి కూడా ఒక కారణమని రమణి కుమారి అభిప్రాయపడ్డారు.

ముఖ్యంగా మనరాష్ట్రంలో మహిళలపై లైంగిక వేధింపులు,అత్యాచారాలు,హత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు.ఇటీవల తిరుపతిలో ఒక పాస్టర్ పై పిర్యాదుచేస్తే పోలీసులు కేసు నమోదు చేసుకోలేదని,స్పందనలో పిర్యాదుచేస్తే కానీ కేసు నమోదు కాలేదని,నిర్లక్షయంగా వ్యవహరించిన పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

కనీసం ఇప్పుడైనా పోలీసులు కఠినంగా వ్యవహరించి మహిళల కోసం రూపొందించిన చట్టాలను ప్రయోగించి నిందితులకు శిక్షలు పడేలా చెయ్యాలని రమణికుమారి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ మహిళా నాయకులు సునంధ, మసెనమ్మ, రంజితా, గీతిక, సత్య, వరహాలమ్మ మరియు పలు అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాలా ప్రతినిధులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సమయం

శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోండ్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులలోను
నలుమూలలలోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

పంచాంగం

మాసం : నిజ ఆశ్వయుజ; తిథి :శు.పాడ్యమి రా.11.29; చిత్ర వ.2.21; రా.వ.7.34ల 9.03

శనివారం 17-10-2020

మేషం : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమా ధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

వృషభం : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

మిధునం :స్త్రీలకు, గృహ వాతా వరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

కర్కాటకం :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథ కాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది.

సింహం : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరు ద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యా యులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

కన్య : కొంతమంది మీతో సన్ని హితంగా ఉంటూనే చాటుగా అపకారం తల పెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

తుల : కాంట్రాక్టర్లకు కార్మికు లతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

వృశ్చికం : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

ధనుస్సు : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారు లకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

మకరం : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు.

శ్రీరామదూత శిరసా: నమామి:



సంకీర్తన

అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్ధుల వికాసము శ్రీరామ చంద్రులవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్థించిన భక్తులకు వెల్లప్పుడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్చరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్భగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్ధులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం అమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, "యుద్ధంలో ఆంజనేయుడు చూపించన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడంలో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజనేయుని స్మరణ అమోఘమైన ఫలాన్ని సాధిస్తుంది. జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజనేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు, నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉప దేశిస్తూ "త్రాసులోని ఒక పళ్లెంలో సమస్త సుఖాలను తరచి, అనంత కోటి జ్ఞాన ధ్యాననాది సాధనా ఫలాలను తరచి, రెండవపళ్లెంలో కేవలం శ్రీ రామనామాన్ని ఉంచితేచాలు అవన్ని కలిసినా సరితూగవు"అంటాడు.

శ్రీరామనామాన్ని జపించేవారిపట్ల ఆంజనేయస్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరికలను తప్పక తీరుస్తాడు.

"సమస్తరోగాములకు ఒకే ఒక దివ్యౌషధం కలదు. ఆదియే భగవన్నామం"

మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేదికాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు. మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్థులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు. ఆధ్యాత్మిక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును,

మనసును దూరం చేసినప్పుడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించగలగినదే మననకు తొలగించుకోవాలి.

అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.

బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో

దుర్గాదేవి గోడపత్రిక అవిష్కరణ

ముఖ్య అతిథిగా వైసీపీ సిఇసి సభ్యులు పైలా హాజరు

పరవాడ : బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవములు సందర్భంగా శుక్రవారము గొడపత్రికను అవిష్కరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ రాష్ట్ర సిఇసి సభ్యులు పయిల శ్రీనివాసరావు పాల్గొనీ అయన చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరము బొంకులదిబ్బయూత్ సభ్యులు మాట్లడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలు అంగరంఘ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామనీ తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు సిరపురపు అప్పలనాయుడు, పిఎమ్ సి చైర్మన్ పయిల హరీష్, సాధన అధ్యక్షులు పయిల గోపాలకృష్ణ(సాధన), పయిల పైడింనాయుడు, పయిల వెంకట్రావు, గెడ్డం రమణ, పయిల అప్పారావు, పయిల అప్పలనాయుడు, బొడ్డు అచ్చిం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, చిరికి క్రిష్ణ, గండి గణేష్, మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు

ఈనెల 20న

దసరా వేడుకలకై సమావేశం ఏర్పాటు

విశాఖసిటీ: ఎఫ్.ఎ& సి.ఏ.ఓ, వి.పి.టి వారి లెటరు నెంబరు ఎఫ్ఎ/ఇఏ/116/ఎన్డిఏ/2020 తేదీ 12-10-2020 ఉత్తర్వుల ప్రకారము పోర్టు అండ్ డిఎల్బి పెన్షనర్లకు 1-10-2020 నుండి 31-12-2020 కాలమునకు చెల్లించవలసిన వి.డి.ఎ, క్లాస్3 & 4 పెన్షనర్సు మరియు ఫ్యామిలీ పెన్షనర్స్కు 21శాతం మరియు క్లాస్ 1 & 2 పెన్షనర్సు మరియు ఫ్యామిలీ పెన్షనర్స్కు 21.1శాతం వి.డి.ఏ. పెరిగినది అని తెలియపరుచుచున్నాము.

తుదీ 20-10-2020 ఉదయం 10 గంటలకు దసరా వేడుకలు నిమిత్తము చర్చించుటకు సమావేశమును ఏర్పాటు చేయబడినది. కావున సభ్యులందరూ హాజరు కావాలని హార్బర్ & పోర్టు పెన్షనర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చౌదరి అప్పారావు కోరుచున్నారు.

4వవార్డు సమస్యలను పరిష్కరించాలి

భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ నాలుగో వార్డు మంగమారిపేటలో ఫిష్ లాండింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు కి నాలుగో వార్డు సమస్యలను పరిష్కరించాలంటూ భాజపా నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి వినతి పత్రాన్ని అందజేసారు. నాల్గో వార్డులో. ప్రజలకు త్రాగడానికి శుద్ధి చేసిన మంచినీటిని అందించాలనీ, యువతకు ప్రభుత్వ స్థలం లో క్రీడా మైదానం ను ఏర్పాటు చేయాలని,మత్స్యకారులు డి కోసం మినీ జెట్టీని నిర్మించాలనీ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇల్లు స్థలాలు పంపిణీ కార్యక్రమంలో అర్హులైన వారికి ఇల్లు స్థలాలు కేటాయించాలనీ, మంగమారిపేట తో సహా నాలుగో వార్డు లో పలు గ్రామాలకు శ్మశాన వాటికలు లేనందున అనధికారికంగా ఉపయోగిస్తున్న శ్మశాన స్థలాలను ప్రభుత్వం కేటాయించి మౌళిక సదుపాయాలు కల్పించాలని తదితర సమస్యలతో వినతిపత్రం అందజేశారు.

దేవదారుతో వైట్ డిశ్చార్జ్ (ల్యూకోరియా) సమస్యకు పరిష్కారం

హైదరాబాద్ : మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో వైట్ డిశ్చార్జ్ (ల్యూకోరియా) ఒకటని, దీనిని దేవదారు కషాయం నయం చేస్తోందని శ్రీ వర్మ ఆయుర్వేద హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గౌతమన్ కృష్ణమూర్తి తెలిపారు. తెల్ల ఉత్సర్గ సమస్య మొదట్లో గర్భాశయ పూతలకి కారణమౌతుందని, ఇది గర్భాశయ క్యాన్సర్కు దారితీయవచ్చని పేర్కొన్నారు. వంధ్యత్వానికి సంబంధించిన సమస్య దీనివల్ల పిల్లలను మోసే మహిళలను ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఆధునిక/అలోపతి మందులను తీసుకోవడం ద్వారా కూడా నయం చేయలేని వైట్ డిశ్చార్జ్ (ల్యూకోరియా) ను ఈ దేవదారు కషాయం నయం చేస్తోందన్నారు. మహిళల్లో వైట్ డిశ్చార్జ్ అనేది అన్ని పోషకాలు, విటమిన్లు శరీరం నుంచి బహిష్కరించబడే పరిస్థితి అన్నారు. అందువలన శరీరం చాలా బలహీనంగా మారుతుందన్నారు. ఇది చాలా బలహీనం చేయడంతో, అన్ని సమయాలలో పడుకోవాలని కోరుకుంటారని తెలిపారు. ఇది బాధిత వ్యక్తిని చాలా సన్నగా చేయడంతో పాటు బోలు ఎముకల వ్యాధితో బాధపడుతున్నట్లు అనిపించవచ్చన్నారు. ఒక వ్యాధిని గుర్తించడంలో అర్థం చేసుకోవడంలో, చికిత్స చేయడంలో ఆధునిక వైద్యానికి ఆయుర్వేదానికి చాలా తేడా ఉందన్నారు. ఆయుర్వేదంలో వ్యాధి స్వభావం, లక్షణాలను అర్థం చేసుకోవడం.. అవసరమైన చికిత్స అందించడం జరుగుతోందన్నారు. ఆయుర్వేద చికిత్స కింద వైట్ డిశ్చార్జ్కు పూర్తి నివారణ ఉందన్నారు.

అప్పన్న భక్తులకు నేటినుండి

అద్దెకు సత్రములు మరియు పెళ్లి నమోదుకు అనుమతి



సింహాచలం: సింహాద్రి నాధుని భక్తులకు నేటినుండి అద్దెకు సత్రములు మరియు అప్పన్న దేవస్థానం కళ్యాణమండపంలో పెళ్లికి మరియు పెళ్లి రిజిస్టర్ చేసుకొనే అవకాశం దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు నేటినుంచి కల్పిస్తున్నట్లు దేవస్థానం ఈ ఓ వి త్రినాధ్ రావు తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా భక్తులకు సత్రాములు మరియు అనుమతి నిలిపి వేసిన సంగతి విదితమే. నేటినుంచి అప్పన్న కళ్యాణమండపంలో పెళ్లి చేసుకొనే వారికి 30 నుండి 50 మందికి అనుమతిస్తూ అడ్వాన్స్ రిజర్వేషన్ లో మండపాలు గదులు అద్దెకు ఇవ్వనున్నారు.

అంతేకాకుండా 2011 నుండి నిలిపివేసిన పెళ్లి రిజిస్ట్రేషన్ సదు పాయాన్ని అందుబాటులోకి వచ్చింది.

యుద్ధప్రాదిపదికన కాజ్‌వే పనులు చేపట్టండి

- ఐటిడిఏ పీఓ తక్షణమే స్పందించాలి
- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు
- కొట్టుకుపోయిన కాజ్‌వే పరిశీలన

దేవరాపల్లి : దేవరాపల్లి - పినకోట రోడ్డులోని శారదానదిపై నిర్మించిన కాజ్వే వరద నీటికి కొట్టుకుపోవడంతో అవతల ఉన్న 200 గిరిజన ప్రాంతాల ప్రజలకు రహదారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. దేవరాపల్లి కి అనుకొని ఉన్న కాజ్వే ప్రాంతాన్ని ఆయన మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. పక్కనే అసంపూర్తిగా ఉన్న వంతెన పై ప్రజలు అవస్థలు పడి రాకపోకలు సాగిస్తున్న దృశ్యాన్ని బూడి దగ్గరుండి చూశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐ టి డి ఏ గిరిజన గ్రామాలకు అనుకొని ఉన్న కాజ్వే ను యుద్ధప్రాదిపదికన పనులు చేపట్టి గిరిజనులకు రాకపోకల సదుపాయం కల్పించాలని అన్నారు. దీనిపై ఐ టి డి ఏ పి ఓ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడ నుంచే పి ఓ, ఆరుకు ఎమ్మెల్యే పాల్గున్నతో ఫోన్ లో మాట్లాడారు. మరలా భారీ వర్షాలు కురిసి కాజ్వే మార్గంలో ఎవరికైన అదేనా ప్రమాదం జరిగితే ఐ టి డి ఏ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. నామమాత్రపు పనులకు స్వస్తి పలికి చేసిన పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. అత్యవసరంగా భావించి పనులు యుద్ధప్రాతిపాదితన చేయాలన్నారు.ఆయన వెంట వైసీపీ నాయకులు కర్రి సత్యం, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, మొల్లి కృష్ణమూర్తి, కేవీ రమణ, వాలేటి నాగరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పై అవగాహన

అచ్యుతాపురం : వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరపరా పొందుతారని విద్యుత్ శాఖ ఏఈ రవిశంకర్ అన్నారు . శుక్రవారం మండలంలో నునపర్తి సచివాలయంలో రైతులకు వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకురాలు చుక్కా అనూరాధ, శ్రీరామ బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ అధ్యక్షుడు గొంప నరసింహనాయుడు, విద్యుత్ శాఖ జెఈ సత్యనారాయణ, లైన్మాన్ రేగల దుర్గాప్రసాద్ పాలసంఘం అధ్యక్షుడు రెడ్డి నరసింగరావు, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్లలో ప్రమాణాలు మెట్రో విశాఖ స్థాయిలో ఉండాలి

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు
- రైతులకు పంటవివరాలతో 6 నెలల కాల పరిమితితో కార్డులు జారీచేయాలి
- సంయుక్త కలెక్టరు ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాఖపట్నం : రైతు బజార్ల నిర్వహణ అద్వాన్నంగా ఉన్నదని సంయుక్త కలక్టరు ఎం. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మార్కెటింగు శాఖ అధికారులు, రైతుబజార్ల ఎస్టేట్ అధికార్లతో రైతుబజార్ల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుబజార్లలో గల పలుసమస్యలపై అధికార్ల నుండి వివరణ కోరారు. విశాఖ మెట్రోస్థాయి నగరమని రైతుబజార్లలో సౌకర్యాలు ఆ స్థాయిలో ఉండాలని తెలిపారు. రైతుబజార్లలో నిర్వహణలో అలసత్వం వహించే, సమయపాలన పాటించని అధికార్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈరోజు ఉదయం ఎం.వి.పి.రైతుబజారు తనిఖీలో గుర్తించిన లోపాలపై ఎస్టేట్ అధికారికి షోకాజు నోటీసు జారీచేసి, వివరణ తీసుకోవలసినదిగా మార్కెటింగు శాఖ అధికారులను ఆదేశించారు. రైతుబజార్లలో కంప్లైంట్ బాక్స్,రిజిస్టరు నిర్వహించాలని, వచ్చిన కంప్లైట్ లలో నిజమైన వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల రాకపోకలపై ప్రవేశ, నిష్క్రమణ లకు విడివిడిగా ద్వారాలను ఏర్పాటు చేయాలన్నారు. సౌకర్యాలపై వినియోగదారులనుండి సలహాలు, పిర్యాదుల కొరకు మైక్ నందు ప్రకటించాలని అన్నారు. ఇతర అంశాలపై మాట్లాడుతూ రైతుకార్డులో పంటల నమోదుకు గ్రామ సచివాలయ అగ్రికల్చరల్ అసిస్టెంటు లేదా హార్టికల్చరల్ అసిస్టెంటు యిచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా కొత్త కార్డులు జారీచేయాలని తెలిపారు. రైతు కార్డులను ప్రతి 6 నెలలకు రైతు పండించే పంటల కనుగుణంగా మార్పులు చేయాలన్నారు. చనిపోయిన రైతుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు కార్డులు జారీచేయాలని తెలిపారు. రైతు బజార్లలో 1301 షాపులు అందు బాటులో గలవని, కాల పరిమితి ముగిసిన దుకాణదారులకు నోటీసులు జారీచేసి ఖాళీ చేయించాలని తెలిపారు. 2005 సంవత్సరంలో డ్వాక్రా సంఘాలకు 3 సంవ త్సరాల కాలపరిమితితో అనుమతులు జారీచేయగా నేటికి అవే కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వారికి నోటీసులు జారీచేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. రైతుబజార్లలో పనిచేస్తున్న నాలుగవ తరగతి సిబ్బందికి బదిలీ చేయుటకు అనుమతించారు. అద్దె చెల్లించని సూపర్ బజారు,రైస్ షాపులకు నోటీసు జారీచేసి ఖాళీ చేయించాలన్నారు. క్రమశిక్షణతో పనిచేయని సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతు బజార్లలో దుకాణాల కేటాయింపులు, బినామీలపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేయాలని, ప్రతిరోజు ఒక రైతుబజారు తనిఖీచేసి నివేదిక యివ్వాలని మార్కెటింగు శాఖ సహాయ సంచాలకులు కాళేశ్వరరావును ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగు శాఖ అధికారులు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా

ఆటో డ్రైవర్ మృతి

కొయ్యూరు : ఆటో బోల్తా పడిన సంఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. కొయ్యూరు మండలం కాకరపాడు గ్రామానికి చెందిన రుత్తల మరిడేశ్వరరావు (55) కొయ్యూరు నుండి కాకరపాడు వెళుతుండగా కాకరపాడు పెట్రోల్ బంక్ సమీపంలో ఆటో అదుపు తప్పడంతో డ్రైవర్ మరిడేశ్వరరావు తలకు తీవ్ర గాయాలయ్యాయి.

కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర ఆధ్వర్యంలో వెంటనే రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. పోస్టుమార్టం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు. ఆటో డ్రైవర్ మృతితో ఆటో యూనియన్ నాయకులు తరలివచ్చి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



మృతి చెందిన ఆటో డ్రైవర్ మరిడేశ్వరరావు

జగనన్న తోడు పథకానికి 33 దరఖాస్తులు

గొలుగొండ : జగనన్న తోడు పథకానికి 53 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు గొలుగొండ మండల ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రనాయుడు తెలిపారు.

శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చిరు వ్యాపారులకి ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.

బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : ఇటీవల కురిసిన వర్సాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్'' పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులకు "వెంటనే నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ ''చేశారు.వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లను బిగించడం 'రైతుల మెడకు ఉరితాడు వేసినట్టేనని''ఆయన ఆరోపించారు.ఈ రోజు అనారోగ్యం నుండి కోలుకున్న తర్వాత "శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శనం చేసుకొని ,అనంతరం ''కార్యకర్తలతో కొద్దిసేపు మాట్లాడారు''.తాను కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు.ఇటీవల అకాల వర్షాలకు అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో నష్టపోయిన పంటలను నమోదు చేసి వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భీమాను చెల్లించాలని కోరారు. కిందటి ఏడాది పంటల బీమా డబ్బులు కొంతమంది రైతులకు నేటి వరకు అందలేదని, వాటిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. త్వరలోనే నియోజకవర్గంలో పర్యటిస్తానని,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరు మాస్కులు ధరించి, భౌతిక దూరాన్ని,ప్రభుత్వ నిబంధనల ను పాటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బిఎస్ఎంకె జోగి నాయుడు, కోట్ని బాలాజీ,బొద్దపు ప్రసాద్,పొలారపు త్రినాధ్,ఆళ్ల రామచంద్ర రావు, పచ్చికుర రాము, సబ్బవరపు గణేష్,నడిపల్లి గణేష్,అక్కిరెడ్డి రమణ బాబు, మరపురెడ్డి సత్యనారాయణ,సిద్దిరెడ్డి సూర్యనారాయణ, ఒమ్మి కొండబాబు,వేగి వెంకటరావు,విష్ణు చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు,గ్రామ/వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తోటబడిలో జీడి మామిడి తోటలలో సస్యరక్షణ

వేములపూడి సచివాలయ పరిధిలో రైతులకు అవగాహన కార్యక్రమం

నర్సీపట్నం : వేములపూడి గ్రామంలో తోటబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా జీడి మామిడి లో వచ్చే చీడ పీడలు గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా కాండం, వేరు తొలుచు పురుగు కలుగచేసే నష్టం గురించి వివరించి వాటి నివారణ చర్యలు గురించి చెప్పారు. పురుగు ఆశించే విధా నాన్ని చెట్టు దగ్గరికి తీసుకునివెళ్ళి ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. తోట ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని, వేర్లు బయటకి కనపడకుండా చేసినట్లయితే పురుగు తాకిడిని తగ్గించవచ్చని చెప్పడం జరిగింది.పురుగు ఆశించిన చెట్టు బెరడు తీసి క్లోరిపైరిఫాస్ను పది మిల్లీ లీటర్ల మోతాదు ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుందని వివరించారు.

కార్యక్రమం లో హార్టకల్చరల్ అసిస్టెంట్ త్రినాథ్ ,రైతులు, వాలంటీర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సకాలంలో సేవలు అందించాలి

అచ్యుతాపురం : సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని జేసి గోవిందరావు అన్నారు. శుక్రవారం ఆయన చోడపల్లి, దుప్పితూరు గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. వీరితో పాటు ఎంపీడీఓ మహేశ్, పంచాయతీ కార్యదర్శిలు ఉన్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిని కృష్ణకుమారి, డివిజనల్ పంచాయతీ అధికారిని శిరిషారాణి వెదురువాడ సచివాలయంను తనిఖీ చేశారు.

హరిహర సదన్ కాటేజీ నందు రూమునకు

రూ.5,00,000/- విరాళం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు గల హరిహర సదన్ కాటేజీ నందు గల రూమునకు విశాఖపట్నం గ్రామానికి చెందిన డా.బి.యస్.వి.శాస్త్రి రూ.5,00,000/- విరాళమును చెక్కు రూపేనా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో కొండలరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

దేవరాపల్లిలో విస్తారంగా వర్షాలు

దేవరాపల్లి : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం కారణంగా మండలంలో శుక్రవారం అంతా విస్తారంగా వర్షాలు కురిసాయి. దీనితో లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. మరో మూడు రోజులు పాటు వర్షాలు ఇలాగే ఉంటే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో రైవాడ జలాశయం వరద నీటితో తొణికిసలాడుతోంది. జలాశయం అత్యధిక నీటిమట్టం 114.00 మీటర్లు కాగా శుక్రవారం సాయంత్రానికి 113.30 మీటర్లకు చేరుకుంది. జలాశయంలోకి 1401 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరగా, నీటిని విడుదల చేస్తున్నట్టు జలాశయం అధికారులు తెలిపారు.

1వవార్డులో రూ.40లక్షలతో డ్రైన్ కల్వర్టు ప్రారంభించేందుకు

మంత్రి ముత్తంశెట్టి శంకుస్థాపన

భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ 1.వ వార్డు బంగ్లా మెట్ట రాములమ్మ థియేటర్ వద్ద డ్రైన్ కల్వర్టు 40లక్షల రూపాయలు తో కట్టడానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ శుక్రవారం శంకుస్థాపన చేశారు..బంగళమెట్ట లో1.వ వార్డు కార్పొరేటర్ అభ్యర్ధి అక్కరమాని పద్మావతి రాము నాయుడు ఆధ్వర్యంలో వెంపాడ రమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి ద్యేయంగా వై.సి.పి. ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారనీ అన్నారు. రాబోయే రోజుల్లో విశాఖపట్నం, విజయనగరం, కల్సిపోతుం దని మన భీమిలి సెంటర్ పాయింట్ అవుతుంది అన్నారు..అలాగే భీమిలినుండి తగరపువలస రోడ్ 15.కోట్ల రూపాయలతో 4.లైన్ లు రోడ్డుకు సెంక్షన్ అయ్యిందని.త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తారని చెప్పారు.అలాగే బంగ్లామెట్టలో వాటర్ కొరత ఉండడం వల్ల నీళ్ల ట్యాంక్ కట్టిస్తానని హామీ ఇచ్చారు.1.వవార్డు మహిళలు, వాయకులు, పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. సమస్యలని పరిష్కరించమని మంత్రివర్యులు అధికారులుకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్ధిన్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చేపలు, వలలు భద్రపరిచే షెల్టర్లును ప్రారంభించిన మంత్రి అవంతీ

భీమునిపట్నం: భీమిలీ నియోజకవర్గం మంగమారి పేట లో 100 లక్షలతో నిర్మించిన. చేపలు, వలలు భద్రపరిచే షెల్టర్లును,శుక్రవారం రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంబించారు. అలాగే 1 వ వార్డులో 40 లక్షలతో నిర్మించ నున్న కల్వర్ట్ లను శంఖుస్థాపన చేసారు. ముందుగా గ్రామ సచివాలయం సిబ్బంది, వాలింటర్స్, స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ కె.నగరంపాలెం లో 5 కోట్లు, తగరపువలసలో 4 కోట్ల పైగా వాహన మిత్ర, జగనన్న విద్యా దీవెన, వైఎస్ ఆర్ ఆసరా, వైఎస్సార్ చేయూత పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలు చేపట్టారని అన్నారు. గత ప్రభుత్వలు స్వార్ధ రాజకీయాలు కోసం ప్రజలను ఓటు బ్యాంకులుగా ప్రజలను వాడుకున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతం రానున్న రోజులల్లో టూరిజం ప్రాంతం గా అభివృద్ధి చెందుతాదాని విశాఖ ఎగ్జిక్యూటీవ్ క్యాపిట ల్ గా ఉంటాదని, అలాగే విశాఖ నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు రోడ్ నిర్మాణం బీచ్ రోడ్డు నుంచి భోగాపురం వరకు కోస్టల్ హైవేగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నారని అన్నారు.మంగమారి పేట లో స్మశాన వాటికను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు ఫణి ప్రకాష్, ఎఫ్‌డీఓ శ్రీనివాసరావు, ఎంపీడీఓ వెంకట రమణ, జోనల్ కమిషనర్ సి.హెచ్..గోవిందరావు, వీఆర్ఓ ఎం.వీ ర్రాజు 4వవార్డ్ కార్పోరేటర్ అభ్యర్థి కొండబాబు, పార్టీ నాయకులు నల్లబాబు , రమణ,

అప్పలకొండ, సరళా రాణి, కరుణాకర్ రెడ్డి, ఎం.షణ్ముఖరావు, కె.రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులలో నాణ్యత లోపం

- పాత పనులకు కొత్త మెరుగులు - అవినీతిపై దర్యాప్తుకు సిపిఎం డిమాండ్

దేవరాపల్లి : మన బడి -నాడు నేడు పనులలో జిల్లాలో భా రి అవినీతి జరిగిందని సిపిఎం పేర్కొంది. దేవరాపల్లి మండలం లోని నాడు నేడు పనులు జరుగుతున్న కేజీబీవీ, తేనుగుబూడి గురుకుల పాఠశాల పనులను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న శుక్రవారం పరిశీంచారు. అనంతరం వివేకర్లుతో మాడ్లాడారు. నాడు నేడు పనులు జిల్లా వ్యాప్తంగా అవినీతిమయమని, దీనిపై మాజీ ఐ ఏ ఎస్ అధికారులతో కూడిన బృందం చే ధర్యాప్తు జరిపించి ప్రభుత్వ చిత్త శుద్ధిని నిరుపించుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లాలోని నాడు నేడులో 1,249 పనులకు గాను ప్రభుత్వ 310 కోట్లు కేటాయింపు జరపగా ఇందులో 101 కోట్లుతో రాష్ట్ర కేంద్రం నుండి నేరుగా ఫర్నీచర్ ప్యాన్లుగ్రీన్ బోర్డులు టాయిలెట్సు సామాన్లు స్మార్ట్ టీవీలు యూని ప్లాంట్ లు మంజూరు చేస్తుండగా 209 కోట్ల తో మంచి నీళ్ళు మోటార్లుకు ఎలక్ట్రికల్ పనులకు మరుగుదొడ్లుకు కాపౌండు వాల్సుకు మేజర్ మైనర్ రీపేరింగ్ పనులకు ఈడబ్బులును కేటాయింపులు చేరని తెలిపారు ఇది మంచి పరినామమామని అయితే నాణ్యత లెదని పాతపనులకు మేరుగులు దిద్ది ఈపనులకు బారిఅవినీతికి పాల్పుడుతున్నారని తెలిపారు గతంలో మరమ్మతులుకు గురియైన బిల్డింగ్ లకు అసంపూర్తిగా నిలిచి పోయినా బిల్డింగులకు మెరుగులు దిద్ది లక్షలాది రూపాయలు దిగమింగెస్తూన్నారని తెలిపారు ఇది అధికారపార్టీ కార్యకర్తలకు కాంట్రాక్టర్లు భృతి కోసమే ఈ పధకమని అన్నారు,నాడు నేడు అంటే నాటిపనులకు నేడు నిధులు కేటాయించుకోని మెరుగులు దిద్ది దిగమింగడమేనని తెలిపారు.నిన్న ఆనంత గిరి మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల ను పాడేరు ఐ టి డి ఏ ,పి ఓ పరిశీలన చేసి నాణ్యత లోపించిందని చేప్పి అసంతృప్తి వ్యక్తం చేసి అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చారని తెలిపారు.

ప్రభుత్వ ,159 పనులుకు 76 శాతం సెప్టెంబర్ నేల ఆఖరికి పూర్తీ అయినట్లు అధికారులు వెల్లడించిన మందకోడిగా పనులు సాగుతున్నాయని ఇప్పటికే పాఠశాలలు ప్రారంభం అయ్యిఉంటే పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడవలసి వచ్చే దని తెలిపారు 1,159 పాఠశాలలో మరుగుదొడ్లు పనులు 1,092 పాఠశాల్లో 1,093 ఎలక్ట్రిషన్ పనులు 1,128 పాఠశాలలో మెజర్ %డ% మైనర్ పనులు జరుగుతుండగా మిగిలిన పాఠశాలలుకు రెండవ విడతలో నిధులు కేటాయిస్తామని ప్రభుత్వ ఇప్పటికే ప్రకటించిందని అన్నారు గతంలో కాంట్రాక్టర్లుల సక్రమంగా పనులు చేయకపోవడం మామ్ముళ్ళు కోసం ఇంజినీరింగ్ అధికారులు చూసిన చూడనట్లు వదలేయడం అతి కొద్దిరోజుల్లోనే ఇప్పుడు చేస్తున్న పనులు అన్ని రీపేరింగ్ కు వచ్చాయని ఇప్పుడు ఈప్రభుత్వం మరల నాటి రీపేరింగ్ పపులకు కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేస్తుందని తెలిపారు ఇప్పటి అధికారులు కూడా మామ్ముళ్ళు కు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరించడం అన్ని బాగున్నాయని స్టేమేంటులు ఇవ్వటం అంటే అవినీతిని ప్రోత్సాహించడమేనని అన్నారు తేనుగుబూడి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టర్లు పాతపునాదుల్లో ఇసుక తీసి కొత్త పనులకు పెచ్ వర్క్ లు చేస్తున్నారని ఇంతక మించిన అవినీతి మరోకటి లేదని అన్నారు గతప్రభుత్వ నీరు చేట్టు పేరుచేప్పి అవినీతి కి పాల్పుడుతున్నారని నాటి ప్రతిపక్ష లో నాయకులు గుండెలు బాదు కోనేవారని మరిఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత విళ్ళు చేస్తున్న పని ఏమిటని వారు ప్రశ్నించారు ఉన్నతాధికారులు చేతధర్యాప్తు జరిపిస్తే నాడు నేడు పనుల్లో మితి మీరిన అవినీతి బైటపడుతుంతనితెలిపారు

వెంటనే ధర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరుపించుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్‌బి అంజాద్బాషా

నేడు కడపకు రాక...

కడప : గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, ఎస్‌బి.అంజాద్బాషా నేడు కడపకు వస్తున్నారని ఉప ముఖ్యమంత్రి వర్యుల పి.ఎ.షేక్ కాజా, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి వర్యులు విజయవాడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి నేటి రాత్రి 9.30 గంటలకు కడపకు చేరుకుంటారన్నారు. ఈనెల 17, 18, 19, తేదీలలో ఉప ముఖ్య మంత్రి వర్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈనెల 17వ తేదీ శనివారం ఉదయం బుగ్గవంక సుందరీకరణ పనులు ప్రారం భించడం జరుగుతుందన్నారు. మరియు రామకృష్ణ హై స్కూల్ సమీపంలో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, హాస్టల్ భవన నిర్మాణానికి భూమి పూజచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఎంపీ అవినాష్ రెడ్డి, గౌరవ మాజీ మేయర్ సురేష్ బాబు తదితర నాయకులు, అధికారులు హాజరవుతారన్నారు.

డిసెంబర్ 16 నుండి 22 వరకు

'వేద పురుష సప్తాహ యజ్ఞం'

విశాఖపట్నం : లోక కళ్యాణార్థం రాష్ట్రంతో పాటు భారతదేశమంతా కరోనా రహిత భారత్‌గా మారాలని, శ్రామిక, కర్షక రైతులు సుబి క్షంగా ఉండాలని స్వార్థ రహి తంగా మా ఆలయంలోని వారాహి (పార్వతి)దేవీ వద్ద తేదీ 16-12-2020 నుండి తేదీ 22-12-20220 వరకు 'వేద పురుష సప్తాహ యజ్ఞం' జరుప బడును. భక్తులు ఎవరైనా తమ పేరు, గోత్రనామాలను ఈ 9493577098 (రాష్ట్రంలోని) నెంబర్‌కి వాట్సాప్ చేస్తే ఉచితంగా చదివి వారి క్షేమం కొరకు ప్రార్థిస్తామని ధర్మకర్త ఆలయ 1/10వ ప్రధాన అర్చకులు రాజశేఖర్ తెలిపారు.

ఉన్నతాధికారులకు సక్రమంగా నివేదికలు ఇవ్వాలి

కాకినాడ : జీతాలు పెంపుదల చేస్తూ తమ ఇచ్చిన హామీ అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో వాకలపూడి పంచాయతీ కార్మికులు ఈ నెల 14 న ప్రారంభించిన ఆందోళన 3 వ రోజైన శుక్రవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకట రమణ మాట్లాడుతూ పంచాయతీ ఆదాయం విషయం లో పంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారులకు సక్రమమైన నివేదిక లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారి గా ఉన్న ఎం.పి.డి.ఓ. గారు అన్ని రకాలుగా కార్మికులతో చర్చలు జరపి, కొంత మేరకు జీతాలు పెంచడానికి తీర్మానం చేసారని పేర్కొన్నారు. ఆ పెంపుదల అమలు విషయంలో పంచాయతీ కార్యదర్శి జిల్లా పంచాయతీ అధికారులకు పంపించే నివేదిక లో పంచాయతీ ఆదాయం తక్కువ గా చూపించి పై అధికారులు ఆమోదం తెలపకుండా చేసారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి వైఖరి మార్చుకుని కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు.

బాధితులకు అండగా 'బెజవాడ'

స్పందించే హృదయం ఆయన సొంతం

కాకినాడ రూరల్ : అసలే తుఫాన్.. ఆపై ఎడతెరిపిలేని వానలు.. కానరాని చీకటి..ఎక్కడ చూసినా నడుములోతు నీళ్ళు.. పసిపిల్లల రోదనలు.. బాధితుల ఆర్తనాదాలు..ఇవన్నీ నాయకుడిని కదిలించాయి.కాళ్లు నిలువ నీయలేదు.. హృదయం ద్రవించింది. అపన్న హస్తం అందించమంది.. అంతే.. జనహృదయ నేత "బెజవాడ"బెబ్బులిలా ముందు కురికాడు. తోటి సహృదయులను వెంటపెట్టుకుని కాళరాత్రి అని కూడా చూడకుండా సేవే పరమార్థమని నమ్మిన తన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టాడు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల కష్టాలు తెలుసుకుని, వారి అవస రాలు తీరుస్తున్నాడు. కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం మాజీ సర్పంచ్ బెజవాడ సత్య నారాయణ గత వారం రోజులుగా నడుములోతు నీళ్లల్లో నడుచుకుంటూ బాధితులకు ఆహారం, త్రాగునీరు, పసిపిల్లలకు పాలు, బిస్కెట్లు, వృద్ధులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. మనసున్న మారాజు మా బెజవాడ అంటూ బాధితులు కొనియాడారు. సేవాతత్ప రతలో ముందుడే బెజవాడను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, సహచర నాయకులు, కార్యకర్తలు కొనియాడారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండే బెజవాడ ఈ ఘనత నాది కాదు అంతా దైవానుగ్రహం.. మంత్రి కన్నబాబు ప్రోత్సాహం అని పేర్కొనడం విశేషం.

ఘనంగా వనదుర్గ ఆలయంలో చండీ హోమం మరియు

కనకదుర్గమ్మవారి ఆలయంలో లలితా సహస్రహోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శు క్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండ ితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. అదేవిధంగా తొలి పావాంచ వద్ద కొలువైయున్న కనకదుర్గమ్మవారి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్క రించుకొని లలితా సహస్రహోమం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు పండితులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం హోమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.11 గంటలకు పూర్ణహుతి నిర్వ హించారు. వేద పండితులు వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అంద జేశారు.

పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, కొంపెల్ల.మూర్తి, కూచిబొట్ల. ప్రసాద్,చిట్టెం.వాసు,ప్రయాగ.రాంబాబు తదితరులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏసి రమేష్‌బాబు, ఏఈవో కర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానం 2020 అమలులో

రోల్‌మోడల్‌గా ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలోని ఉపకులపతులతో వీసీలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



విజయవాడ : నిజమైన స్ఫూర్తితో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నందున, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులు భవిష్యత్తు సవాళ్లను అధిగమించి నూతన విధానం అమలులో కీలక భూమికను పోషించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. జాతీయ విద్యా విధానం 2020 అమలుపై శుక్రవారం రాజ్ భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విశ్వ విద్యాలయ ఉపకులపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరించందన్ కీలకోపన్యాసం చేశారు. ఉన్నత విద్యావిధానంలో సమున్నత మార్పులు తీసుకు వచ్చే క్రమంలో 'జాతీయ విద్యా విధానం 2020' పాత్రపై గవర్నర్లు, రాష్ట్ర విద్యామంత్రులతో భారత రాష్ట్రపతి నిర్వహించిన పూర్వపు సమావేశాన్ని అనుసరించి ఉపకులపతులతో గవర్నర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ జాతీయ విద్యావిధానం 2020 అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికి రోల్‌మోడల్‌గా ఉండాలని అకాంక్షించారు. ఉన్నత విద్యావ్యవస్థ యొక్క పనితీరును మెరుగు పరిచి, ఉన్నత విద్యాసంస్థలను అన్ని రంగాలలోనూ క్రమశిక్షణ కలిగిన విశ్వవిద్యాలయాలుగా మార్చడం ద్వారా దేశంలో బలమైన, శక్తివంతమైన విద్యా వ్యవస్థకు జాతీయ విద్యావిధానం 2020 మార్గం చూపిందన్నారు. జాతీయ ప్రధాన కార్యక్రమాలైన 'ఉన్నత్ భారత్ అభియాన్', 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' కూడా జాతీయ విద్యావిధానం 2020 లో భాగంగా ఉంటాయన్నారు. మరోవైపు విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ఆర్థిక, మౌళిక, మానవ వనరుల, పాలన సమస్యలను అధికమించవలసి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020 అమలు ఫలితంగా దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో నిర్మాణాత్మక, సంస్థాగత, పాఠ్య సంస్కరణలు రానున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం జగన్నన్న అమ్మవడి, జగన్నన్న గోరుముద్ద వంటి కార్యక్రమాల ద్వారా విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తిని మెరుగుపరిచేందుకు ప్రాధన్యం ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎన్ఇపి యొక్క అనేక సిఫార్సులను అమలు చేసిందన్నారు. జగనన్న విద్య కానుక, వసతి దీవెన, అమ్మ వడి, గోరుముద్ద పథకాలతో పాటు నాడు నేడు కార్యక్రమం కింద ఉన్నత విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు పెంపొందింప చేస్తామన్నారు. ఎన్ఇపి 2020 దేశ విద్యా రంగాన్ని మారుస్తుందన్న నమ్మకం ఉందని, దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నత విద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, విద్యా శాఖ కమీషనర్ ఎం.ఎం.నాయక్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి, గవర్నర్ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా పాల్గొన్నారు. అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులు ఎన్ఇపి 2020 భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఆర్టీసీ బస్సులో వయోవృద్ధులకు రాయితీలు పునరుద్ధరించాలి

అనకాపల్లి : ఆర్టీసీ బస్సుల్లో వయోవృద్ధులకు రాయితీలు పునరుద్ధరించాలని, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొణతాల వెంకట రావు ఒకప్రకటనలో డిమాండ్ చేసారు. కరోనా వల్ల దేశంలో ఆర్థిక వ్యవస్థ చాలా దెబ్బతిని ప్రజల జీవన ప్రమాణాలు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. కార్మికు లకు పనులు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిం దన్నారు. పనులు దొరకడం లేదని ఆదాయం లేక నిత్యవసర వస్తువులు అందుకో నంతగా రేట్లు పెరిగిపోయాయని చెప్పారు. కూరగాయల 2 నుండి 3 రెట్లు పెరిగాయని వెంకటరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ మీద చెప్పకుండానే రాయితీలు తీసేసింది గ్యాస్ ధరల తగ్గించ వలసిన రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ మీద 10 శాతం టాక్స్ పెంచింది కరెంటు చార్జీలు గతంలో ఎన్నడూ లేనంతగా వేల సంఖ్యలో బిల్లు వస్తున్నాయి సగటు మనిషి రాబడి తగ్గిపోయిందని ఖర్చు మోపేడంత అయింది తెల్లవారు లేస్తే ఇల్లు గడవడం కష్టం అయిపోయిన రోజులు కనబడుతున్నాయి దానికి తోడు వర్షాలు వరదలు ముంపు పంట నష్టాలు కనుచూపు మేరలో రాబడి కనబడటం లేదని రైతులు వాపోతున్నారు ప్రభుత్వానికి మద్యం మీద ఉన్నంత శ్రద్ధ ప్రజా పాలన మీద లేదని వెంకటరావు విమర్శించారు కరోనా సమయములో బస్ చార్జీలు పెంచి ప్రజల నెత్తి మీద టోపీ పెట్టారు సీట్లు తగ్గించమని సీనియర్ సిటిజన్లు బస్సులు ఎక్కించ లేదు బస్సు రేట్లు పెంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు సీనియర్ సిటిజన్స్ కి రాయితీలు ఎత్తివేశారు ప్రస్తుతం బస్సులో అన్ని సీట్లు భర్తీ అవుతున్నయి కనుక వయోవృద్ధులకు గతంలో వలే రాయితీలు పునరుద్ధరిం చాలని ప్రభుత్వాన్ని వెంకటరావుడిమాండ్ చేశారు.

ఆరుగురి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన

పోలీస్, క్రేన్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందన

విశాఖసిటీ : ఈనెల 14 రాత్రి సుమారు 02.40 గం ల ఎన్ఏజి జంక్షన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వంటిల్లు నుండి ఎన్ఏడి వైపు వస్తున్నటువంటి కంటైనర్ టైలర్ అదే వైపు గా ఆరుగురు తో ప్రయాణిస్తూ వస్తున్న ఆటోఎన్ఏడి వద్దకు వచ్చేసరికి, కంటైనర్ డ్రైవర్ నిద్రమత్తులో వెళ్లి అజాగ్రత్త గా డ్రైవ్ చేయడం వలన కంటైనర్ కుడి వైపు కు వాలి, అటు వైపు ముందుగా వెళ్తున్న ఆటో పై పడిపోవడం వలన, ఆటో నుజ్జు నుజ్జు గా అయిపోయి, ఆటో డ్రైవర్ మరియు అందులో ఉన్న ఆరుగురు ప్రయాణికులు కంటైనర్ కింద చిక్కుకుపోయినారు. వెంటనే అక్కడ డ్యూటీ లో ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కంట్రోల్ రూమ్ ద్వార ఆఫీసర్లకు తెలియజేయగా నైట్ రౌండ్ డ్యూటీ లో ఉన్న సిబ్బంది, ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ మరియు కంచరపాలెం ట్రాఫిక్ సిబ్బంది ప్రమాద స్థలం వద్దకు వెళ్లి అక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనిచేస్తున్న సిబ్బందితో కలిసి, క్రేన్ సహాయం తో కంటైనర్ తొలిగించి, నుజ్జు గా అయిపోయిన ఆటో లో నుండి ఆటో డ్రైవర్ మరియు ఆరుగురు ప్రయాణికుల ప్రాణాలు ను రక్షించి, చికిత్స నిమిత్తము హాస్పిటల్ కి పంపించినారు, సకాలములో స్పందించి ఆటో డ్రైవర్ మరియు అందులో ఉన్న ఆరుగురు ప్రయాణికులను ప్రాణాపాయం నుండి కాపాడినందుకు పోలీస్ సిబ్బందిని మరియు క్రేన్ సిబ్బందిని గౌరవనీయులైన విశాఖపట్నం నగర పోలీస్ కమీషనర్ మనిష్ కుమార్ సిన్హా అభినందించి, వారికి ప్రశంస పత్రాలను మంజూరు చేసినారు.

సదరు ప్రశంస పత్రాలను ఒక కార్యక్రమంలో గౌరవనీయులైన ఐశ్వర్య రస్తోగి, వి.సురేష్ బాబు డిసిపి క్రైమ్స్ & ఇన్‌ఛార్జి డిసిపి జోన్-2 పోలీస్ సిబ్బంది మరియు క్రేన్ సిబ్బందికి అందజేశారు.

జోనల్ మలేరియా ఆఫీసర్ డా.తిరుపతిరావును

ప్రత్యేకంగా అభినందించిన డిఐజి రంగారావు

విశాఖసిటీ : విశాఖ రేంజ్, డి.ఐ.జి., ఎల్.కె.వి.రంగారావు ఐ.పి.ఎస్., శు క్రవారం విశాఖ జిల్లాలో డిఏం & హెచ్.వోగా పనిచేసి బదిలీపై జోనల్ మలేరియా ఆఫీసర్ గా వెళ్ళిన డా.ఎస్.తిరుపతిరావును తమ కార్యాలయములో దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కరోనా మహమ్మారి జిల్లా లో ప్రవేశించిన నాటి నుంచి జిల్లాలో ఉన్న ప్రభుత్వ చికిత్సా కేంద్రాలు (పి.హెచ్.సి./ సి.హెచ్.సి)లను ఎప్పటి కప్పుడు సంబంధించిన స్థానిక డాక్టర్ లతో సమన్వయం చేసుకుంటూ...

వ్యాధి తీవ్రతను తగ్గించు టకు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేశారు. రెవెన్యూ, పోలీసు మొదలైన ఇతర శాఖల ప్రభుత్వ ఆదేశాలతో క్వారంటైన్ సెంటర్ల ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్స అందిం చటంలో, విశేష కృషి చేశారని విశాఖపట్నం రేంజ్, డి.ఐ.జి., ప్రత్యేకంగా అభినంధించారు.

కనకదుర్గా ఫ్లైఓవర్ ప్రారంభోత్సంలో పాల్గొన్న ఎంపీ మాధవి

కొయ్యూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు రోడ్ల శంకుస్థాపన, కనకదుర్గా ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అరకు ఎంపి గొడ్డేటి మాధవి పాల్గొన్నారు. పాడేరు నుంచి గుండిగుడా వరకు ఎన్‌హెచ్516ఇ పేరిట 49.37 కిలో మీటర్లకు గాను 571.77 కోట్లు, సాలూరు నుంచి గజపతినగరం వరకు ఎన్‌హెచ్ 26 పేరిట 32.03 కిలోమీటర్లు గాను 221.40కోట్లు, సాలూరు పట్నం వద్ద బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు ఎన్‌హెచ్ 26 5.92 కిలోమీటర్ల గాను 70.81కోట్లను ఎంపి మంజూరు చేయించారు. మన్య ప్రాంతంలో 863.98 కోట్లుతో రోడ్ల నిర్మాణనికి నిధులు కేటాయించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ, ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి వర్యులు నితిన్ గడ్కారీ, కేంద్ర సహాయక మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపిలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గన్న అరకు ఎంపి

చేతుల శుభ్రతతో కరోనా నియంత్రణ

విజయనగరం : ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం సందర్భంగా పాచిపెంట ఐసీడీఎస్ సీడీపీవో జె.విజయలక్ష్మి అధ్వర్యంలో అవగాహన కల్పించారు. సెక్టార్ల పర్యవేక్షకులు, కార్యకర్తలు, స్థానికులతో చేతులు కడిగించారు. బొబ్బిలిలో రోటరీక్లబ్, మెప్మా ఆద్వర్యంలో, గరుగుబిల్లిలో స్వేచ్ఛా సంస్థ, పార్వతీపురంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మెంటాడ, తెర్లాం, సాలూరు, బలిజిపేటలో స్థానిక అధికారులు, నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు చేశారు.

పలు ఇంజినీరింగు పనులను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం : జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన కార్పోరేషన్ పరిధిలోగల మింది, వెంకటాపురం, చిన్నముషిడివాడ తదితర ప్రాంతాలలో ఇంజినీరింగు అధికారులతో కలసి జరుగుతున్న పలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలనచేసారు. ఈ పరిశీలనలో భాగంగా రూ.16.82లక్షలు అంచనా వ్యయంతో మింది పంప్ హౌస్ కు ఆనుకొని ఉన్న కాళికానగర్ వద్ద మంచినీటి పైపులైను మార్పును ఇంజినీరింగు అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం, పెందుర్తి నందు 70వ వార్డు శారదాపీఠం వద్ద రహదారి వెడల్పు పనులు, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. 66వ వార్డు వెంకటాపురం ప్రజల విన్నపము మేరకు ఎల్.జి. పాలిమేర్స్ వెనుకవైపు నుండి బైపాస్ రోడ్డు ప్రతిపాదనను పరిశీలించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు శ్రీధర్, రమణ, పర్యవేక్షక ఇంజినీరు శివప్రసాద రాజు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు మురళీ కృష్ణ, ఇతర ఇంజినీరింగు అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు..

జిల్లాలో కోవిడ్-19 పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలి

- గ్రామీణ ప్రాంతంలో మరింత దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ ఆదేశం

విశాఖపట్నం : జిల్లాలో కోవిడ్-19 పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి. అరుణ్ బాబు, ఎఎంసి ప్రిన్సిపల్, డిఎంహెచ్ఓ లతో జిల్లాలో కోవిడ్-19 పరీక్షల నిర్వహణపై విఎంఆర్డిఏ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.ఇ.సి. యాక్టివిటీలను అధికంగా పెంచాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో మరింత దృష్టి సారిస్తూ కోవిడ్ కేసులు అధికంగా ఉన్న మండలాలల్లో ఈ విషయంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ప్రజాభిప్రాయంను పరిశీలిస్తూ లోపాలను సరిచేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంఎంసి ప్రిన్సిపల్ పి.వి. సూధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి.ఎస్. సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో ఘనంగా శ్రీవారి తిరుచ్చినేవ

తిరుమల: తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తిరుచ్చి సేవను ఘనంగా నిర్వహించారు. బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారిని రంగనాయకుల మండపంలో వేంచేపు చేశారు. అక్కడ అర్చకులు, ఈవో జవహర్ రెడ్డి కంకణధారణ చేశారు. అనంతరం ఆస్థానం నిర్వహించారు. యాగశాలలో ఉత్సవాలకు సంబంధించిన వైదిక కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు

ఎంవీపీ రైతుబజారును ఆకస్మికంగా తనిఖీ చేసిన సంయుక్త కలెక్టరు ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాఖపట్నం : రైతుబజారు నిర్వహణలో అలక్ష్యం వహిస్తున్న ఎస్టేట్ అధికారి పై జాయింటు కలెక్టరు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతు బజారు నిర్వహణపై పలు పిర్యాదులు వస్తున్న నేపద్యంలో ఎం.వి.పి. రైతుబజారును శుక్రవారం ఉదయం ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసున్నారు. వారి సమస్యల పరిష్కారానికి సత్వరమేచర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుబజారు రికార్డులను, కూరగాయల ధరలను తనిఖీ చేసారు. రైతుబజారును తనిఖీచేసి పారిశుద్యంనిర్వహణపై అసంతృప్తి వ్యక్తంచేసారు. రైతుబజారును శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యం విషయంలో నిర్లక్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్టేట్ అధికారిని హెచ్చరించారు. రైతు బజారులో జరుగుచున్న అభివృద్ధి పనులను తొందరగా పూర్తిచేయాలని మార్కెటింగుశాఖ, అసిస్టెంటు డైరెక్టరును ఆదేశించారు. రైతుల వసతిగృహం నిర్వహణ, పారిశుధ్యం అద్వాన్నంగా కలవని, ఇలా ఉంటే రైతులు ఎక్కడ ఉంటారని వెంటనే శుభ్రం చేసి అందుబాటులోనికి తేవాలన్నారు. పార్కింగు నిర్వహణ తీరుపై సమీక్షిస్తూ కొత్త కాంట్రాక్టరుకు అప్పగించేవరకు పార్కింగు క్రమబద్ధీకరణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం రైతుబజారులో 256 మందిరైతులు ఉన్నారని, 178 షాపులు ఉన్నాయని ఎస్టేట్ అదికారి తెలుపగా రైతు బజారు అభివృద్ధికి నివేదిక రూపొందించాలన్నారు. రైతుబజారు నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలురాకుండా చూసుకోవాలని మార్కెటింగు శాఖ సహాయ సంచాలకులకు ఆదేశాలు జారీచేసారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే

రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

- విద్యార్థికి అండగా అమ్మఒడి , గోరుముద్ద కార్యక్రమం ద్వారా పౌష్టిక ఆహారం

- విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కె.కె.రాజు

విశాఖపట్నం : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు పెర్కొన్నారు . ఈమేరకు జీవీ ఎంసీ 50 వ వార్డు పరిది మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం కెకె .రాజు పాల్గున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడు తూ విద్య పరంగా ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకు వెళ్లేందుకు ముక్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.

విద్యావిధానం మేధ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిదులు కెటాయిం చిందని విద్యార్థుల భవిష్యత్తుకు తీర్చి దిద్దే విదంగా చర్యలు చేపట్టటం జరిగిందన్నారు. గతంలో తమ పిల్లలు ఉన్నత చదువులు కోసం తమ సంపాదనలో ఎక్కువ ఖర్చు చేయవలసి వచ్చేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. విద్యార్థులు ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా ఉచితంగా ఉన్నత చదువులు చదువుకునే విదంగా ముక్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పిస్తున్నారని గుర్తు చేసారు. పాఠశాలలో విద్యనభ్యసించే వారికి భరోసా కల్పించే విదంగా వారికి గోరుముద్ద కార్యక్రమం ధ్వార పౌష్టిక ఆహారం అందించడంతో పాటుగా విద్యార్థుల తల్లి దండ్రులకు ఆర్థిక సహాయం అందించే విదంగా అమ్మవడి పధకంలో బాగంగా వారి బ్యాంక్ అకౌంట్ లో నేరుగా నగదు జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ఆరోగ్య శ్రీ కార్డు లేక వైధ్యం పొందలేని

నిరుపేదలకు కేవలం 24 గంట వ్యవధిలో ముక్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్యం అందించడం జరిగిందన్నారు .ఒక్క ఉత్తర నియోజక వర్గం పరిధిలో ఇప్పటికే కోటి ఏబై లక్షల రూపాయలు పేద ప్రజలకు ముక్యమంత్రి సహాయనిధి నుండి అందించడం జరిగిందన్నారు .

రాజకీయలకు అతితంగా ప్రతి పెద్దవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసే విదంగా ముక్యమంత్రి వై .ఎస్ జగన్ పనిచేస్తున్నారని అన్నారు .

అంతకుముందు కార్యక్రమంలో పాల్గున్న ఆయనకు వైసీపీ వార్డు నాయకులు శాలువాతో సత్కరించారు. అనంతరం కెకె .రాజు చేతుల మేదుగా విద్యార్థులకు స్కూల్ కిట్ లను అందజేసారు .

కార్యక్రమంలో వైసీపీ 50 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్,51వార్డు అభ్యర్థి రెయ్యి వెంకటరమణ, పి.సునీత, చల్ల ఈశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మజీ, నంబాల ఈశ్వరరావు, పైడి ప్రతాప్, పైడి కృష్ణా రావు మాస్టర్,బీ. విజయ్,ఎ .ఎస్ నాయుడు మాస్టర్, పొన్నాడ అప్పారావు,సీపాన రాము, మాసిన లక్ష్మి, పేడాడ సత్యనారాయణ, సుమతి, సొనీ, సరస,మరియు 51 వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి మంచి రోజులు

శ్రీకాకుళం : వ్యవసాయానికి మంచి రోజులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి తొలి సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, స్పీకర్ తమ్మినేని సీతారాం లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతు బాంధవుడు అని, వారిని ఆదుకోవడం కోసమే సలహా మండలిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మన జిల్లా వ్యవసాయాధారిత జిల్లా అని ప్రధాన వృత్తి వ్యవసామేనని అన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, వ్యవసాయ, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నదన్నారు. వ్యవసాయ అభివృద్ధికి విన్నూత మార్పులు తేవడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సాంకేతిక సలహాలను అందిండం జరుగుతున్నదన్నారు. వ్యవసాయానికి అదును పదును వుండాలన్నారు. సకాలంలో సాగునీరు అందించాలని, నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని అన్నారు. ప్రస్తుతం వ్యనసాయానికి అవసరమైన సమయంలో కూలీల కొరత వుందన్నారు. దీనిని అధిగమించ వలసిన ఆవశ్యకతను పునరాలోచిం చాలన్నారు. చెరకు పంట విస్తీర్ణతను పెంచాలన్నారు. చెరకు, అరటి పంటల నష్టాలను అధిగమించడానికి ఇన్సూరెన్సు స్కీమ్ వుందన్నారు. సలహా మండలి ద్వారా అధికారులు, వ్యవసాయదారులకు మంచి సలహాలను అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా రూపొందించాలన్నారు. శాస్త్ర సాంకేతికతను సామాన్యులకు అందించాలన్నారు. మేలైన వ్యవసాయానికి మంచి రోజులు వచ్చాయన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ, అనేక సవాళ్ళ మధ్య వ్యవసాయం చేయడం జరుగుతున్నదన్నారు. వ్యవసాయ సలహా మండలి ఏర్పాటు ఒక శుభ సూచికమన్నారు. ముఖ్యమంత్రి అభినందనీయులని అన్నారు. జిల్లా స్థాయిలోని నిర్ణయాలను మండల స్థాయికి తీసుకు వెళ్ళాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు ద్వారా జవాబుదారీతనంతో వ్యవసాయం చేయడం జరుగుతుందన్నారు. సలహా మండలి ద్వారా వ్యవసాయంలోని లోటు పాట్లు, అవసరాలు , సలహాలను రైతుల నుండి తెలుసుకుని ప్రభుత్వానికి తెలియచేయడం జరుగుతుందన్నారు. రైతులు సంఘటిత శక్తిగా మారే అవకాశం వుందన్నారు. మార్కెటింగ్ సదుపాయం వంటి అంశాలపై నిర్ణయాత్మకమైన వ్యూహాలను రూపొందించుకుని సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగాలన్నారు. ఇరిగేషన్, ఎగ్రికల్చర్, అనుబంధ శాఖలు సంయుక్తంగా పని చేసి మంచి సలహాలను అందించాలని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. దాని ఫలితంగానే వ్యవసాయ సలహామండలి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి, రైతాంగానికి వారధిగా సలహామండలి పనిచేస్తుందన్నారు. జిల్లాలో ఈ-క్రాప్ నమోదు శతశాతం పూర్తి చేయడం జరిగిందని, వివరాలను సచివాలయాలలో వుంచడం జరిగిందని తెలిపారు. అనంతరం రైతు మిషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గొండు రఘు రాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతు బాంధవుడని, నష్టాల ఊబి నుండి లాభాల బాట వైపు తీసుకొని రావడమే లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేసి మార్కెటింగ్ చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే చెల్లిందన్నారు. డిమాండు మేరకు పంటలను వేసుకోవాలన్నారు. తక్కువ నీటితో పంటలు పండించుకునే సలహాలను అందించాలన్నారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతు శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. రెతుల కష్టాలను తొలగించడానికి ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థకు అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసారని తెలిపారు. రైతు వద్దకే విత్తనాలను, ఎరువులను అందించడం జరుగుతున్నదన్నారు.

రబీలో మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో మంచి దిగుబడి సాధించాలి. గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పాలవలస విక్రాంత్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, దువ్వాడ శ్రీనవాస్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీనివాసరావు, వంశధార ఎస్.ఇ తిరుమల రావు, జలవనరుల శాఖ ఎస్ ఈ ఎస్ వి రమణ, డుమా పి.డి. కూర్మారావు, ముఖ్య ప్రణాళిక అధికారి ఎం.మోహన్ రావు, సెరికల్చర్, హార్టికల్చర్, ఏనిమల్ హస్బెండ్రీ అధికారులు, సుగర్ ఫ్యాక్టరీ ఎ.జిఎం. నియోజకవర్గ సభ్యులు ఆర్.వెంకటేశ్వరరావు, శ్రీహరిరావు, జి,అప్పలనాయుడు, కె.సంజీవరావు, జి.లక్ష్మణరావు, జి.కళావతి, కె.సూర్యనారాయణ, నరేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com